18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 27 ఫిబ్రవరి 2025 | పేజీలు 11

### దైవదర్శనమే కాదు..

# ఆలయ పరిరక్షణ కూడా అవసరం

**ఆలయ అభివృద్ధికి రూ.2కోట్లు ఇస్తా : మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి**




**తాడిపత్రి మేజర్ న్యూస్:**
దైవదర్శనమే కాదు ఆలయ పరిరక్షణ కూడా అవసరం అని మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి అన్నారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలను మనమే పరీక్షించుకుందాం అన్నారు.గతంలో ఆలయ నిర్మాణం శిధిలావస్థకు చేరి ఎవరు బాధ్యత వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరిగిందన్నారు. అయితే ఈ పరిస్థితిని గమనించి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి కేంద్రం నుండి ఆలయ పున నిర్మాణానికి అనుమతులు తీసుకురావడం జరిగిందన్నారు. నేడు ఆయన చొ రవతోనే నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.అయితే నిర్మాణం మొత్తం చేపట్టాలంటే ప్రభుత్వం దగ్గర ఖజానాలేని పరిస్థితి అన్నారు. అయినా పుననిర్మాణం

మిగతా 2లో



# వెరిఫికేషన్ పేరుతో వ్యాపారం

**కాసులు కురిపిస్తున్న వెరిఫికేషన్ ప్రక్రియ**

**వెరిఫై చేస్తున్న వారే కాసులకు కక్కుర్తి**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వ్యవహారం**

**నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పెన్షన్ల వెరిఫికేషన్ వ్యవహారం పేరుతో వ్యాపారంను కొనసాగిస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి బాధితులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఈ ఎన్ టి విభాగానికి సంబంధించి వెరిఫికేషన్ ప్రక్రియలో టెక్నీషియన్లుగా వ్యవహరిస్తున్న ఇద్దరు ఉద్యోగినిలు ఈ వ్యవహారాన్ని అత్యంత చాకచక్యంగా వ్యవహరిస్తున్నట్లు తీవ్రమైన దుమారం రేపుతుంది. దీనికి సంబంధించి వారు మొత్తం వ్యవహారాన్ని ఫోన్ ద్వారా నడిపిస్తున్నారు.**

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్,

03


నా పేరు గుర్రప్ప. నాకు చెవుడుకు సంబంధించి 46% కలిగిన వికలత్వం కలిగిన సర్టిఫికెట్ ఉంది. నన్ను అధికారులు మంగళవారం ప్రీ వెరిఫికేషన్కు రమ్మన్నారు. వచ్చిన అనంతరం ఇక్కడ విధులు నిర్వహించే ఓ ఉద్యోగిని 9603 708 007 నంబర్తో ఫోన్ చేసి పదివేల రూపాయలను అందిస్తే వెరిఫికేషన్ అర్హత జరుగుతుందని చెబుతున్నారు. తాము రజక వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్నామని ఎంతో ఇబ్బందులు పడుతున్నామని చెప్పిన వినకుండా తమను డబ్బులు చెల్లిస్తేనే అర్హత లభిస్తుందని హెచ్చరిస్తున్నారు. తమకు న్యాయం చేయండి మహా ప్రభు అంటూ వేడుకుంటున్నారు.



### అనంతపురం జేఎన్టీయూ అభివృద్ధి కోసం

# నా వంతు కృషి చేస్తా..

**జేఎన్టీయూ నూతన వీసితో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**



**ఎమ్మెల్యే దగ్గుపాటితో వీసీ సుదర్శనరావు మర్యాద పూర్వక భేటి**

**విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచన**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం జేఎన్టీయూ అభివృద్ధికి నా వంతుగా కృషి చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. జేఎన్టీయూ వీసీగా నియమితులైన సుదర్శనరావు ఎమ్మెల్యే దగ్గుపాటితో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేని కలిసి పలు అంశాలపై చర్చించారు. అనంతపురం జేఎన్టీయూకి ఎంతో చరిత్ర ఉందని ఇక్కడ రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు వచ్చి విద్యనభ్యసిస్తుంటారని ఎమ్మెల్యే ఇక్కడ విద్యార్థులకు తగిన సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. నూతన కోర్సులు తీసుకురావడంతో పాటు ఇక్కడ చదివిన ప్రతి విద్యార్థి ఉద్యోగంతోనో లేక ఒక ఎంటర్ప్రెన్యూర్ గా వెళ్లాలని అన్నారు.

మిగతా 2లో

**వేడుకగా శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం**

**ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణతో పరమ శివునికి మొక్కులు సమర్పించిన భక్తులు**

# శివాలయాల్లో మహా శివరాత్రి శోభ

శంభో శంకర, హర హర మహాదేవ, కైలాసవాస, పరమేశ్వర, హరోం హర అంటూ భక్తుల శివనామ స్మరణతో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాలు మార్మోగాయి.



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :**
పట్టణముతో పాటు మండల వ్యాప్తంగా బుధవారం శివాలయాల్లో మహాశివరాత్రి శోభ నెలకొంది. శివరాత్రి పండుగ సందర్భంగా భక్తులు ఉదయం నుంచే శివాలయాలకు వరుస కట్టారు. పరమశివుని దర్శించుకుని స్వామివారి పూజల్లో పాల్గొని తరించారు. పట్టణంలోని గవి మఠం గవి సిద్దేశ్వరాలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని దేవాదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్, మేనేజర్ కె. రాణి భక్తుల దర్శనార్థం అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు విరుపాక్షి గవి సిద్దేశ్వరునికి ఉదయాన్నే రుద్రాభిషేకం, ప్రత్యేక అలంకరణ, విశిష్ట పూజలు ఆచరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పట్టణంలోని పురాతన మల్లేశ్వరాలయంలో మల్లేశ్వరుని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఒకటవ వార్డు కామన్న కట్ట వద్ద వెలిసిన నీలకంఠేశ్వరుని ఆలయంలో వెలసిన నీలకంఠేశ్వర స్వామిని భక్తులు దర్శించుకున్నారు. కొండ పైన వెలసిన సోమప్ప దేవాలయం మహాశివరాత్రి ని పురస్కరించుకొని నూతన శోభను సంతరించుకుంది. భక్తులు పెద్ద ఎత్తున కొండపై ఉన్న బడే సోమప్పను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పెద్ద ముష్టూర్ గ్రామంలో వెలసిన పురాతన శ్రీ సిద్దేశ్వర ఆలయానికి భక్తులు మహాశివరాత్రిని పురస్కరించుకొని పెద్ద ఎత్తున తరలివచ్చి సిద్దేశ్వరున్ని దర్శించుకున్నారు. రాత్రి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. పెన్నహోబిలం

మిగతా 3లో



# అయ్యో పాపం.. పసి ప్రాణం

## ప్రైవేట్ వైద్యుడి నిర్లక్ష్యంతో 9 నెలల బాలుడు మృతి

**దగ్గు జలుబు అని అడ్మిట్ అయితే చనిపో యిన బాలుడిని అప్పగించిన వైద్యుడు**

**సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ లోనే చిన్నపిల్లల విభాగం వైద్యుడు నిర్వాకం**

**చనిపోయిన బాలుడితో తల్లిదండ్రులు బంధువులు ఆస్పత్రి ముందు నిరసన**

04

## మద్యపానం నిషేధం కోసం పోరాడుదాం

### ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాద్



కూడేరు:మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళా జీవితాలు నాశనం చేస్తున్న మద్యం మహమ్మారిని మహిళా లోకం కలిసి కట్టుగా ఎదుర్కోవాలని, మద్యపానం నిషేధం కోసం పోరాటం చేసేందుకు సమయం ఆసన్నం అయ్యిందని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఎన్ ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు షార్వతీప్రసాద్ మహిళా లోకానికి పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా కూడేరులో విలేకరులతో ఆమె మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాలలో అభివృద్ధి చెందాలని పిలుపు నిచ్చారు. మహిళలు కలిసి కట్టుగా ఐక్యతతో ముందుకు సాగాలని ఆమె కోరారు. మహిళా సాధికాత, మహిళా రిజర్వేషన్ అమలు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు మహిళలు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాల్లు ఇప్పేరు సరస్వతి, ఉమాదేవి, వెంకటలక్ష్మి, జిలకమ్మ, మీనమ్మ, అనిత, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.ం

## జోడు లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథం నిర్మాణం కోసం

### -బొమ్మినేని ఎర్రి స్వామి -లక్ష 116 రూపాయలు విరాళం



కూడేరు మేజర్ న్యూస్ : స్థానిక కుడేరు మండల కేంద్రంలోని శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథం నిర్మాణం కొరకు కూడేరు గ్రామ నివాసి అయిన బొమ్మినేని ఎర్రి స్వామి ఒక లక్ష 116 రూపాయలు నూతన రథం నిర్మాణం కొరకు విరాళం ఆలయ అధికారులకు గ్రామ పెద్దలకు అందజేశారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు మహేష్ స్వామి బొమ్మినేని ఎర్రిస్వామిని శాలువా పూలహారాలతో ఆయనను సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సాయి, గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున ఆ పాల్గొని ఆయన్ను అభినందించారు.

### అనంతపురం జేఎన్టీయూ అభివృద్ధి కోసం

## నా వంతు కృషి చేస్తా..

▸▸ మొదటి పేజీ తరువాయి

గత ఐదేళ్లలో యూనివర్శిటీలు రాజకీయాలకు వేదికగా మారాయని ఈప్రభుత్వంలో అలాంటి వాటికి అవకాశం లేదన్నారు. అసలు యూనివర్శిటీల్లో రాజకీయ జోక్యం ఉండకూడదని ఏదైనా సరే పూర్తి పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ విషయంలో మా వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

### శివరాత్రిని పురస్కరించుకుని...

## జిల్లాలోని శైవ క్షేత్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు






అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో ఉదయం నుండే బందోబస్తులో పోలీసులు నిమగ్నమయ్యారు.

శివరాత్రి జాగరణ, శివ పార్వతుల కళ్యాణం, తదితర వేడుకలను దృష్టిలో ఉంచుకుని భక్తులు ఇబ్బంది పడకుండా పటిష్ట నిఘా పెట్టారు. శైవ క్షేత్రాలకు దర్శనం నిమిత్తం విచ్చేసే భక్తులలో మహిళలు, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఎక్కడ తోపులాటకు ఆస్కారం లేకుండా పోలీసుల చర్యలుండాలని జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ ... అమలు చేస్తున్న పోలీసులు. ప్రముఖ శివాలయాల వద్ద బ్యారికేడింగ్ లు ఏర్పాటు చేయించి క్యూలైన్లు మెయింటైన్ చేస్తున్న ఆయా పోలీసులు, అంతేకాకుండా... అనంతపురం త్రీటౌన్, కూడేరు, కనేకల్లు పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఉన్న శివాలయాల వద్ద సైబర్ సురక్ష ( మన భద్రత– మన బాధ్యత) కార్యక్రమంలో భాగంగా డిజిటల్ వాహనాన్ని తీసికెళ్లి సైబర్ నేరాలపై అవగాహన చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తాత్కాలిక స్నానపు గదులు ఏర్పాటు చేసిన

### కూడేరు సర్పంచ్ లలితమ్మ

**“ సూర్య” కథనానికి స్పందన**



కూడేరు మేజర్ న్యూస్ : ఇటివల కూడేరు ఎంపిటిసి తోపుదుర్తి వెంకటలక్ష్మి శ్రీ సంగమేశ్వరస్వామి దేవస్థానం వద్ద మహిళా భక్తులకు వసతులు లేక అవమానం, మాన మర్యాదలకు భంగం అనే కథనం ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే. అందులో నాటి సూర్య కథనంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పందించి అర్థిక నిధులు మంజూరు చేస్తే దేవస్థానం వద్ద మహిళా భక్తులకు వసతీ ఏర్పాట్లు చేసేందుకు వీలుంటుందని అభ్యర్థించిన సంగతి అందరికి తెలిసిందే. అయితే ఇందుకు స్పందింన కూడేరు సర్పంచి భర్త టిడిపి సానుభూతిపరుడు జెన్నే చిన్నఈశ్వరయ్య యుద్ధప్రాతిపదికన దేవస్థానం వద్ద మహిళా భక్తులకు స్నానపు గదులు, బట్టలు మార్చుకునేందుకు అవసరమైన తాత్కాలిక మరుగు వసతులు మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా ఏర్పాట్లు చేశారు . అంతేగాక కూడేరు జోడులింగాల శ్రీ సంగమేశ్వరస్వామి రథోత్సవంనకు ముందే ఆరు స్నానము గదులు, ఆరు మరుగుదొడ్లు నిర్మాణం ప్రభుత్వం నిధులతో నిర్మించి మహిళా భక్తులకు కానుకగా ఇస్తామని సర్పంచి భర్త మేజర్ న్యూస్ కు మంగళవారం వివరించారు. ఇది “సూర్య” కు దక్కిన గౌరవంగా మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆటాడుకుందాం రా..



కూడేరు:మేజర్ న్యూస్ : వేసవి కాలం సమీపిస్తున్న సమయంలో చిన్నారులు కాలువ నీటిలో కేరింతలు కొడుతున్నారు. మండల కేంద్రమైన కూడేరులో ధర్మవరం కుడికాలువ నందు వేసవి తాపం తట్టుకునేందుకు మహా శివారాత్రి సంద ర్భంగా బుధవారం స్కూల్స్ కు ప్రభుత్వం సెలవు ప్రకటించారు. దీంతో ఆటాడుకుం దాం రా.. అంటు ఈతకొడుతున్నారు.

## దైవదర్శనమే కాదు..
## ఆలయ పరిరక్షణ కూడా అవసరం

▸▸ మొదటి పేజీ తరువాయి

పూర్తి చేస్తానని అన్నారు. పదిమంది దాతలు 30 లక్షల రూపాయలు ఇవ్వడానికి ముందుకు వచ్చారని అలాంటి పుణ్యాత్ములు ఇంకా ఉన్నారని అన్నారు.నేను కూడా 2 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. శ్రీకృష్ణదేవ రాయల కాలం నాటి గత 600 ఏళ్ల క్రితం చరిత్ర ఉన్న దేవాలయం అని నిర్మించాలంటే దాదాపు వెయ్యి కోట్లు పెట్టిన ఇలాంటి నిర్మాణం చేపట్టడం అసాధ్యమన్నారు. దేవాలయానికి వచ్చి 30 రూపా యలు ఖర్చుపెట్టి మూడు కోట్ల కోరికలు కోరుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు ఆలయ పరిరక్షణ కోసమే పాటుపడాలని అన్నారు.

### శ్రీ రామేశ్వర స్వామి దేవస్థానంలో

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం

### అధిక సంఖ్యలో కళ్యాణం తిలకించిన భక్తులు

### భక్త శ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక శ్రీ రామేశ్వర దేవాలయంలో మహా శివరాత్రి పురస్కరించుకొని బుధవారం వైభవంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు బుధవారం ఉదయం నుంచి శ్రీ రామేశ్వర స్వామికి విశిష్ట పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి స్వామివారికి పుణ్యాహవాచనాది కార్యక్రమాలు, 7 నుండి 9 గంటల వరకు పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, బిల్వార్చన, నైవేద్యం మహా మంగళహారతి. 11:08నిమిషాలకు పురోహితుడు మదన్ మోహన్ స్వామి వారి చేతులమీదుగా శ్రీ పార్వతి పరమేశ్వర కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు శివుని తరుపున వెన్నుపూసలతిమ్మారెడ్డి, లత పూజలు నిర్వహించగా పార్వతి తరుపున వీరభద్ర, చంద్రకళ పాల్గొని శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ముందుగా వారి వారి ఇళ్ల నుంచి శివుని, పార్వతిల ఉత్సవ విగ్రహాలు పల్లకిలో వేరువేరుగా ఊరేగింపుగా దేవాలయానికి తీసుకువచ్చి దేవాలయంలోని కళ్యాణకట్ట వద్ద వేదమంత్రాలతో పూజలు నిర్వహించి కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణం తిలకించి అనంతరం మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటలకు శివపార్వతుల ఉత్సవవిగ్రహాలను పూలతో అలంకరించిన ఎద్దుల బండికి పూలతో ప్రత్యేకంగా అలంకరించి అందులో ఉంచి పురవీధుల గుండా మేళతాళాలతో భజన లతో ఊరేగింపు నిర్వహించారు. రాత్రి 10 గంటల నుండి లింగోద్భవ కాలానంతరం వరకు రుద్రాభిషేకం జరుగును. రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు సకల దేవాలయ భజన బృందాలచే శివనామ సంకీర్తనతో భజన కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమాలు వంశ పారంపర్య అర్చకులు భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని ఘనంగా నిర్వహించారు.



## శ్రీ రామేశ్వర దేవాలయంలో జ్యోతిర్లింగాల నిర్మాణానికి రూ.1లక్ష 116 విరాళం

### దాతృత్వం చాటుకున్న టిడిపి నాయకుడు పెద్ద తిప్పయ్య

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక శ్రీ రామేశ్వర దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య దేవాలయ ఆవరణంలో జ్యోతిర్లింగాల నిర్మాణం కోసం రూ. 1,00,116ల విరాళము అందించారు. దేవాలయంలో ప్రతి భక్తుడు జ్యోతిర్లింగాలను స్పర్శించుకుని, పూజలు నిర్వహించుటకు అనుకూలంగా దేవాలయ ఆవరణంలో జ్యోతిర్లింగాల నిర్మాణం చేపట్టడం కోసం విరాళం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విరాళము పెద్ద తిప్పయ్య, భార్య ఈశ్వరమ్మ, కుమారుడు సాయి తేజ, కూతుర్లు శ్రీలేఖ పరమేశ్వర్, రిటోజబిహరీష్, స్నేహ అనిల్, మనవడు, గగన్ సాయి ఖుషిక్ సాయి వీరు చేతులమీదుగా ఆలయ కమిటీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, ధనుంజయ రెడ్డి పురోహితులు తిప్పేస్వామి కు నగదు అందించడం జరిగింది.

## ఎన్నికైన వైసీపీ నాయకులకు సన్మానం



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండలం నందు కనేకల్ మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు ఎన్నికైనటువంటి మండల ఉపాధ్యక్షుడు ఉడేగోళం వేమన్న మరియు ప్రధాన కార్యదర్శిగా మారంపల్లి మహేష్ ఎన్నికైనందుకు వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మారంపల్లి మారెన్న, కనేకల్ మండలం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి, టియుసి విభాగం అధ్యక్షులు మారంపల్లి శీన, రచ్చు మర్రి నాగరాజు, వైఎస్ఆర్సిపి నాయకులు ఉడేగోళం మల్లికార్జున, పకీర మారంపల్లి బసవరాజు తదితరులు శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు.



**శివరాత్రి పండుగ సందర్భంగా తపోవనం శివాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి దంపతులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు.**

అనంతపురం విద్య
మేజర్ న్యూస్

# వెరిఫికేషన్ పేరుతో వ్యాపారం

▸▸ మొదటి పేజీ తరువాయి

## గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం



ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రి వెరిఫికేషన్ వ్యవహారంలో గుట్టుచప్పుడు కాకుండా వ్యాపారాన్ని ఇవన్ని విభాగంతో పాటు మరో విభాగాలలో కూడా టెక్నీషియన్లుగా పనిచేస్తున్న వారు ఈ వ్యవహారంలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్నారు. రీ వెరిఫికేషన్ వచ్చిన వారి ఫోన్ నంబర్లను సేకరించి, మీకు పర్సంటేజీ తక్కువగా ఉంది. మీరు పెన్షన్ కు అర్హత సాధించాలంటే పదివేల రూపాయలు అందించాలని వారు చెబుతున్నారు. మీరు డబ్బులు అందించకపోతే మీ పెన్షన్ తొలగిస్తామని మిమ్మల్ని అనర్హులుగా ప్రకటిస్తామంటూ వారిని హెచ్చరిస్తున్నారు. దీంతో బాధితులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

## వ్యవహారం సాగుతుంది ఇలా..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పెన్షన్ ప్రక్రియలో భాగంగా అనర్హులైన వారిని తొలగించేందుకు ప్రత్యేకంగా పెన్షన్ రీ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇది అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ప్రాంతానికి చెందిన ఉద్యోగులను కాకుండా ఇతర ప్రాంతాలలోని వారిని వెరిఫికేషన్ ప్రక్రియకు అధికారులు గా నియమించారు. దీంతో ఇదే అదనుగా భావించిన ఇద్దరు మహిళలు ఈ వ్యవహారంలో 40% కంటే అధికంగా పెన్షన్ క అర్హత సాధించిన కనీస పర్సంటేజీ ఉన్న వారిని ఎంపిక చేసి మీ పెన్షన్ తొలగిస్తున్నామని తమకు పదివేలు డబ్బులు అందిస్తే పెన్షన్ ఉంటుందని వారిని బెదిరిస్తున్నారు. రెండు రోజుల లోపు తమ కు డబ్బులను అందిస్తే పెన్షన్ ఉంటుందని లేకపోతే వాటిని తొలగిస్తామని వారు హెచ్చరిస్తున్నారు. దీంతో బాధితులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

## వైద్యులు కూడా తీవ్ర అసహనం



ఆ ఇద్దరు ఉద్యోగినుల పట్ల వైద్యులు తీవ్ర అసంతృప్తినే అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఒక పెన్షన్ విధానానికి సంబంధించి అనర్హులని వారిపై ముద్ర వేసిన తర్వాత వారి నుంచి డబ్బులు తీసుకున్న సదరు ఇద్దరు ఉద్యోగినిలు వారిని ఎలిజిబుల్ చేసేందుకు వైద్యులు చేసిన వాటిని మార్పులు చేస్తూ అనర్హులను కూడా అర్హులుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో వారి వ్యవహారంపై తీవ్ర అసహనాన్ని వైద్యులు వ్యక్తం చేస్తున్నారు. కానీ చేసేది లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు.

## పర్యవేక్షణ లేని ఉన్నతాధికారులు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో పెన్షన్ల రీ వెరిఫికేషన్ ప్రక్రియ సాగుతున్న నేపథ్యంలో ఈ వ్యవహారం పెద్ద ఎత్తున అక్రమాలకు అవినీతికి పాల్పడుతున్నారని అనేక ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో వీటిపై పర్యవేక్షణ లేకపోవడంతో ఆ ఉద్యోగినిలు ఇస్తాను సారంగా వ్యవహరిస్తున్నారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీరి వ్యవహారం పై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో అర్హులైన వారి నుంచి పెద్ద ఎత్తున అక్రమార్జనకు వీరు తెర లేపారని దీంతో వెరిఫికేషన్ ప్రక్రియ ఆద్యాంతం అవినీతిమయంగా మారిందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పర్యవేక్షించే అధికారులు పూర్తిగా కరువవడంతో వైద్యులు కూడా పూర్తిగా చేతులెత్తేసి ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఇస్తాను సారంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకొని వీటిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారికి వెండి కిరీటం వితరణ

**రూ.1.25లక్షల వ్యయంతో తయారు చేయించిన దాత రాజశేఖర్**

**ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొత్త శరత్ చేతుల మీదుగా అమ్మవారికి అలంకరణ**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణ నడి బొడ్డున కొలువైన దేవాంగుల ఆరాధ్య దైవం శ్రీ ఉరగాద్రి చౌడేశ్వరి దేవి అమ్మవారికి విశ్రాంతి వెటర్నరీ డాక్టర్ బుద్ధి రాజశేఖర్ కుటుంబ సభ్యులు బుధవారం వెండి కిరీటాన్ని వితరణగా బహుకరించారు. సుమారు రూ. 1.25లక్షలు వెచ్చించి 1 కిలో వెండితో తయారు చేయించిన వెండి కిరీటాన్ని ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొత్త శరత్ కు అమ్మవారి భక్తులు బుద్ధి రాజశేఖర్ కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా వెండి కిరీటాన్ని అమ్మవారికి అలంకరించి, ఆలయ చైర్మన్ ట్రస్టీ కొత్త శరత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి తమ వంతు మొక్కులు తీర్చుకోవడంలో భాగంగా వెండి కిరీటాన్ని బహుకరించినట్లు భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి సేవా కమిటీ సభ్యులు లక్కా ఎర్రి స్వామి, ఆర్ సి ప్రసాద్, చిట్టా రఘు, చెంగల నాగరాజు, నిమ్మల ప్రసాద్, కొత్త భాస్కర్, ఉట్టి నారాయణస్వామి, ఉట్టి ధనుంజయ, ఆలయ అర్చకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివరాత్రి



**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని భోగేశ్వరాలయంలో బుధవారం మహాశివరాత్రి వైభవంగా జరిగింది. వేకువ జామున నుంచే గణపతి పూజ, పుణ్యాహవా చనం, గోపూజ, మహాన్యాస పూర్వక ఏకాదశవార రుద్రాభి షేకం, పంచామృతాభిషే కాలు నిర్వహించారు. స్వామి వారిని వివిధ పుష్పాలుతో ప్రత్యేకంగా అలంకరిం చారు. భక్తులకు స్వామి వారి దివ్య దర్శనం, తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. రాత్రి రథంపై స్వామి వారి ఉత్సవ విగ్రహంను కొలువుదీరిచ గ్రామోత్సవం నిర్వహిం చారు. భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.

# బెలుగుప్ప పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ట్రైనింగ్ డిఎస్పి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను ట్రైనింగ్ డిఎస్పి పి అష్రాప్ ఆలీ తనిఖీ చేశారు అనంతరం ట్రైనింగ్ డిఎస్పి మాట్లాడుతూ 2023 గ్రూప్ వన్ లో ఉత్తీర్ణత సాధించడం జరిగిందని, అందులో డీఎస్పీలుగా 13 మందికి పోస్టింగ్లు ఇవ్వడం జరిగిందని, 13 మందిలో డీఎస్పీలలో నేను డీఎస్పీగా సెలెక్ట్ అవడంతో, డి.ఎస్.పి ట్రైనింగ్ లో భాగంగా అనంతరం పి టి సి లో ట్రైనింగ్ పూర్తిచేసి, ప్రాక్టికల్ ట్రైనింగ్ లో భాగంగా బెలుగుప్ప పోలీస్ స్టేషన్లో నెల రోజులు విధులు నిర్వర్తిస్తున్నానని, అందులో భాగంగా బెలుగుప్ప పోలీస్ స్టేషన్ కు రావడం జరిగిందని తెలిపారు.

# శ్రీ కాశీ విశాలాక్షి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్:** గుంతకల్లు మండలం కసాపురం గ్రామం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి అనుబంధ దేవాలయమైన శ్రీకాశీ విశాలాక్షి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం నందు మహాశివరాత్రి సందర్భంగా బుధవారం ఉదయం 9.00 గంటలకు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వకఏకాదశ వార రుద్రాభిషేకం, బిల్వార్చన, హారతి మంత్రపుష్పం, తీర్థ ప్రసాదవితరణ, మరియు రాత్రి 9.30 గంటలకు లింగోద్భవ సమయంన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ వార రుద్రాభిషేకం, బిల్వార్చన హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ జరిగినది. ఈ అభిషేక పూజా కార్యక్రమంలో అర్చకులు, వేదపండితులు, ఆలయ అధికారులు, భక్తాదులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి సందర్భంగా అన్ని శైవ క్షేత్రాలలో ప్రత్యేక పూజలు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ పట్టణంలోని మహాశివరాత్రి సందర్భంగా కనేకల్ లో వెలిసిన ఐదు మహా పంచలింగాల శైవ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయన్నే గంగాభిషేకం, భస్మం అభిషేకం పంచామృత అభిషేకాలు ఆకు పూజలు మహా మంగళహారతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గ్రామ పరిధిలో ఉన్న పల్లెల్లో కూడా వెలసిన శ్రీ సైవ క్షేత్రాలలోని కూడా ఉదయం నుండి భక్తులతో హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులు పరమశివునికి భక్తులు భజన పాటలు నిర్వహించారు. కనేకల్ బస్టాండ్ నందు వెలసిన శ్రీ వడియారు చిక్కనేశ్వర స్వామికి ఉదయం నుండి శివలింగానికి గంగాజలంతో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ప్రత్యేకంగా ఆలయ గోపురం మీద రంగురంగుల విద్యుత్ దీపాలతోను, ఆలయంలో పూలమాలలతోనూ ప్రత్యేకంగ అలంకరించారు. ఆలయ కమిటీ వారు రాత్రి శివ జాగారణ చేసే కోసం భక్తుల కోసం బెల్లం పానకాలు, గుగళ్ళప్రసాద వితరణ నిర్వహించారు. మరొకచోట ఊరిలోన శ్రీ స్వయంభువుగా వెలసిన ఉద్భవిలింగం శ్రీ స్వయంబేశ్వర స్వామి దేవాలయంలో, శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయంలో మరియు గరళనాథ్ స్వామి ఆలయంలో మరియు పాతాళేశ్వర స్వామి ఆలయంలోన ఈ పంచ క్షేత్ర శివాలయములలోను ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు అందరూ శివరాత్రి భజన చెక్కభజనలు కార్యక్రమాలు నిర్వహించారు. మరియు బస్టాండ్ నందు వెలసిన శ్రీ అశ్వత్ నారాయణ కట్ట వద్ద ఉరవకొండ రోడ్డు యూత్ ఆధ్వర్యంలో భక్తుల కోసం పానకాలు ప్రసాద వితరణ అందించారు. ఈ శివరాత్రి సందర్భంగా భక్తులు దేవాలయాలలో వందలాదిగా పాల్గొన్నారు.



గవి మఠంలో వెలసిన గవి సిద్దేశ్వర స్వామి

# శివాలయాల్లో మహా శివరాత్రి శోభ
## వేడుకగా శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం

▸▸ మొదటి పేజీ తరువాయి

శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం దిగువున వెలసిన శివాలయంలో అర్చకులు వేకువజామునే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాలు విద్యుత్ దీప అలంకరణలతో నూతన శోభను సంతరించుకున్నాయి. ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది, ఎస్సై జనార్దన్ నాయుడు పోలీస్ సిబ్బందితో మహాశివరాత్రి పండుగ సందర్భంగా పట్టణంలోని అన్ని శివాలయాలను సందర్శించి , అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఎస్సై తెలిపారు.

# తడి చెత్త, పొడి చెత్త నిర్వహణపై అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో పోగుచేసి సంపద సృష్టి కేంద్రానికి తరలించిన తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ సక్రమంగా చేపట్టాలని స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ ప్రకాష్ గౌడ్ క్లాప్ మిత్రులకు అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ శివారులోని గుంతకల్ ప్రధాన రహదారి వద్ద ఉన్న సంపద సృష్టి కేంద్రాన్ని స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ పంచాయతీ మేస్త్రీలతో కలిసి పరిశీలించారు. అక్కడ నిల్వ ఉన్న తడి చెత్త, పొడి చెత్త వేరు చేయు పద్ధతుల పట్ల క్లాత్ మిత్రులకు దిశా నిర్దేశం చేశారు. తడి, పొడి చెత్త వ్యర్థాలతో వర్మి కంపోస్ట్ తయారు చేసి వాటి ద్వారా పంచాయతీ ఆదాయాన్ని పెంచే దిశగా తమ వంతు కృషి చేయాలని పంచాయతీ మేస్త్రీలు లేపాక్షి, మహేష్ క్లాప్ మిత్రులకు సూచించారు. రాబోయే రెండు నెలల కాలంలో వర్మి కంపోస్ట్ తయారు చేయడం తమ వంతు బాధ్యతగా తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లాత్ మిత్రులు పాల్గొన్నారు.



# శివపార్వతులకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

## మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**స్వామి వారి కళ్యాణం సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పణ**

**ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఆలయాలకు శోభ వచ్చింది**

**గత ప్రభుత్వంలో ఆలయాలు నిర్లక్ష్యానికి గురయ్యాయన్న ఎమ్మెల్యే**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** గత ఐదేళ్లలో ఆలయాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆరోపించారు. నగరంలోని మొదటి రోడ్డు శివాలయంలో జరిగిన శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్వామి వారికి శాస్త్రవేత్తంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు అధికారులు, పండితులు ఆలయ మర్యాదలతో, వేదమంత్రాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులను పలకరించారు. ఆలయంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత పది రోజులుగా ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. ఎంతమంది భక్తులు వచ్చినా ఆలయ అధికారులు, నిర్వహకులు వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించారన్నారు. స్వామి వారు ఒక్కో రోజు ఒక్కో రూపంలో భక్తులకు దర్శనమిచ్చారన్నారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. గత ఐదేళ్లలో ఎప్పుడూ ఆలయాల్లో జరిగే ఉత్సవాలకు ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి సహకారం ఉండేది కాదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఆలయాలకు తగిన ప్రాధాన్యమిస్తున్నామని... దేవాదాయ శాఖ తరపున అన్ని విధాలుగా సహకారం అందుతోందన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గం ప్రజలతోపాటు రాష్ట్ర ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా హేంజెరు సిద్దేశ్వర స్వామి జాతర మహోత్సవ కార్యక్రమం.

**హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, సతీమణి ఉమాదేవి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**

**ఘనంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ కమిటీ అధికారులు,అర్చకులు.**



**అమరాపురం మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిధిలోని హేమావతి గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీహెంజేరు సిద్దేశ్వర స్వామి జాతర మహోత్సవ కార్యక్రమం శివరాత్రి పురస్కరించుకుని బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ మహోత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, సతీమణి ఉమాదేవి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. ఇందులో భాగంగా వారికి ఆలయ కమిటీ అధికారులు వేద పండితులు కలసి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు అర్చకులతో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అగ్నిగుండానికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సతీమణి ఉమాదేవితో కలిసి పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, అన్ని మండల కన్వీనర్లు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 11 లక్షల కోట్ల అప్పులు

# పెట్టి పోయారు..

## ఎమ్మెల్యే దగ్గుపాటి

**కూటమి వచ్చిన 8నెలల్లోని రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నాం**

**రాంనగర్ పై ఓవర్ బ్రిడ్జి కింద పార్కు నిర్మాణానికి భూమి పూజ**

**గత ఐదేళ్లలో ఈ బ్రిడ్జి విషయంలో పూర్తి నిర్లక్ష్యం వహించారు**

**త్వరలో రాంనగర్ పై ఓవర్ కింద అండర్ పాస్ బ్రిడ్జి కూడా నిర్మిస్తాం**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** ఐదేళ్లలో 11 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి వైసిపి వెళ్లిపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ 8 నెలల కాలంలోనే..రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలోని రాంనగర్ పై ఓవర్ బ్రిడ్జి కింద పార్కు నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో కోటి రూపాయలు ఎన్ క్యాప్ నిధులు తీసుకొచ్చారు. ఈ నిధులతో రామ్ నగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద పార్క్ నిర్మాణానికి ఇవాళ భూమి జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు మేయర్ వసీం, కార్పొరేటర్లు, అధికారులు, టీడీపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ టిడిపి హయాంలోనే ఈ బ్రిడ్జి నిర్మించారని అయితే గత ఐదేళ్లలో కనీసం చిన్న అభివృద్ధి కూడా ఇక్కడ జరగలేదన్నారు. అందుకే తాను ఎమ్మెల్యే అయిన తర్వాత కోటి రూపాయలు నిధులు తీసుకొచ్చి బ్రిడ్జి కింద పార్కు, పిల్లలు ఆడుకునే ఆట స్థలం, జిమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రామ్ నగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద అండర్ ఫ్లస్ బ్రిడ్జి కూడా నిర్మిస్తున్నట్లు తెలిపారు. గత ఐదేళ్లలో గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారని అనంతపురం అభివృద్ధి కూడా ఆయన ఎంతగానో సహకరిస్తున్నారని దగ్గుపాటి అన్నారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు గోళ్ళ సుధాకర్ నాయుడు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, కార్పొరేటర్లు బాలాంజనేయులు, అనిల్ కుమార్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, బెస్తా సాధికార కమిటీ రాష్ట్ర నాయకుడు చేపల హరి, తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి మల్లికార్జున, గోపాల్ గౌడ్, వెంకటేశ్వర రెడ్డి, సికిందర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అయ్యో పాపం..

# పసి ప్రాణం

## ప్రైవేట్ వైద్యుడు నిర్లక్ష్యంతో 9 నెలల బాలుడు మృతి

**దగ్గు పడిశం అని అడ్మిట్ అయితే చనిపోయిన బాలుడిని అప్పగించిన వైద్యుడు**

**సాయి కృష్ణ నర్సింగ్ హెూమ్ లోనే చిన్నపిల్లల విభాగం వైద్యుడు నిర్వాకం**

**చనిపోయిన బాలుడితో తల్లిదండ్రులు బంధువులు ఆస్పత్రి ముందు నిరసన**

**నా తప్పేమీ లేదంటూ మీడియాకు వివరణ**

**బాలుడి తల్లిదండ్రులకు నగదును అందజేస్తామని ఒప్పుకొని చేతులు దులుపుకున్నట్లు సమాచారం**

**గుంతకలు అర్బన్, మేజర్ న్యూస్ :** ఆ ఇంట ఒక్కగానొక్క కుమారుడు. రోజు ముసి ముసి నవ్వులతో అందరిని అలరించేవాడు. ఏమీ తెలియని అమాయకపు చూపులతో అందరిని మురిపించేవాడు. ఒక వైద్యుడి నిర్లక్ష్యంతో ఆ ముసిముసి నవ్వులు మూగబోయాయి. అమాయకంగా చూసే కళ్ళు మూసుకున్నాయి. ఒక్కగానొక్క కుమారుడు బలైపోయాడు. దగ్గు పడిశం అని ఆసుపత్రిలో చేరితే రెండు రోజులకే చనిపోయిన బాలుడిని అప్పగించిన నిర్వాకం గుంతకల్ పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే...

**9 నెలలకే నూరేళ్లు నిండాయా కన్నా :**

గుంతకల్లు మండలంలోని నెలగొండ గ్రామానికి చెందిన తల్లిదండ్రులు తమ తొమ్మిది నెలల బాలుడికి దగ్గు పడిశం ఆయాసం ఉందంటూ ఈ నెల 24వ తేదీన గుంతకల్లు పట్టణంలోనే సాయి కృష్ణ నర్సింగ్ హెూమ్ లోని చిన్నపిల్లల విభాగం డాక్టర్ పవన్ కుమార్ దగ్గరకు వైద్యం కోసం వచ్చారు. వైద్యుడు బాలుడికి పరీక్షలు చేసి ఆసుపత్రిలోని అడ్మిన్ చేసుకున్నారు. రెండు రోజులపాటు వైద్యం అందించారు. 25వ తేదీ రాత్రి నుంచి బాబుకు ఆయాసం ఎక్కువ అయింది. అప్పటినుంచి వైద్యం అందిస్తూనే ఉన్నారు. కానీ నిన్నటి ఉదయం బాబుకు కండిషన్ ఎక్కువైందని వైద్యుడికి తెలియడంతో ఆసుపత్రికి వచ్చి కర్నూలుకు గాని అనంతపురంకు గాని తీసుకువెళ్లాలని బాలుడు తల్లిదండ్రులకు తెలిపారు. ఈ ప్రాసెస్ జరుగుతుండగానే బాలుడు మృతి చెందాడు. దీంతో రెండు రోజులపాటు ఆసుపత్రిలోనే పెట్టుకొని బాబుకు పరిస్థితి తీవ్రం అయ్యేంతవరకు ఏమి చెప్పకుండా కొన్ని నిమిషాల్లో మృతి చెందుతాడు అని తెలుసుకొని ఇక్కడి నుంచి తీసుకు వెళ్లాలని వైద్యుడు చెప్పడంతో చనిపోయిన బాలుడితో ఆసుపత్రి ముందు బాలుడు తల్లిదండ్రులు బంధువులు మాకు న్యాయం కావాలంటూ నిరసన చేశారు. దీంతో బాలుడి తల్లిదండ్రులకు కొంత నగదును ఇస్తామని, వైద్యుల తప్పేమీ లేదు అని మీరు ఒప్పుకోవాలని చెప్పి అక్కడి నుంచి పంపించి చేతులు దులుపుకున్నట్లు సమాచారం.







## ఆక్సిజన్ సరిగ్గా పెట్టుకోకపోవడం వల్లనే బాలుడు మృతి

**– డాక్టర్ పవన్ కుమార్,**
**సాయి కృష్ణ నర్సింగ్ హెూమ్, చిన్న పిల్లల విభాగం**

బాబుకు రాత్రి నుంచి కండిషన్ ఎక్కువగా ఉందని తెలియడంతో నిత్యం ఆక్సిజన్ అందిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు చెప్పాము కానీ బాబు దానికి సరిగ్గా సహకరించకపోవడం తో ఆక్సిజన్ అందలేదు. ఉదయం విషయం తెలియగానే ఆసుపత్రికి వచ్చి రేఫర్ చేయాలని ప్రాసెస్ చేస్తుండగానే బాలుడు మృతి చెందాడు. మా తప్పేమీ లేదని చెప్పడంతోనే వారి ఇంటికి వెళ్లారు. వారికి ఎటువంటి డబ్బులు ఇవ్వలేదు.

## శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో శివరాత్రి వేడుకలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయం సద్గురు వలి స్వామి ఆశ్రమంలో శివరాత్రి వేడుకలతో ఆధ్యాత్మిక సంతరించుకుంది. బుధవారం ఉదయం ఆలయంలోని పరివార దేవతలకు అభిషేకాలు నిర్వహించారు. చాగంటి లతా భాస్కర్ రెడ్డి స్వహస్తాలతో వారం పాటు 1116 శివలింగాలను తయారుచేసి ఆల యంలో శివలింగం ఆకారంలో లింగాలను అమర్చి పూజలను నిర్వహించారు. భజనలు కీర్తనలతో, పంచాక్షరి మంత్ర జపాలతో ప్రాంతం మార్మురోగింది. మహా మంగళహారతి అనంతరం భక్తులకు పానీయాలను వితరణ చేశారు. విజయ్ కుమార్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన మండెం రవికుమార్ రెడ్డి



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిని బుధవారం నల్లచెరువు వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ రవి కుమార్ రెడ్డి కలవడం జరిగింది. పుంగనూరు మండలం లో వెలసిన శ్రీ ఆగస్తు స్వర దేవాలయం వద్ద మాజీ మంత్రిని కలిసి వారి వెంట మండల కన్వీనర్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాజీ మంత్రి ని సన్మానించారు.

## గురుసదన్ పిల్లల మధ్య జన్మదిన వేడుకలు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సేవ కార్యక్రమాలలో ఎల్లప్పుడూ ముందుండే జనసేన పార్టీకి చెందిన మహిళ నాయకురాలు ఆదరణ శైల జ తన పుట్టినరోజు వేడుకలను గురు సదన్ పిల్లల మధ్య జరుపుకున్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం తన జన్మదినం కావడంతో ఆమె సాయి నగర్‌లోని గురు సదన్ చిన్న పిల్లలతో ఎంతో సంతోషంగా గడిపారు. పిల్లలకు వివిధ రకాల మిఠాయిలను పంపిణీ చేసి, పండ్లను అందజేశారు. పిల్లలందరూ ఆదరణ శైలజ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలువురు జనసేన నాయకులు, వీర మహిళలు ఫోన్ ద్వారా ఆదరణ శైలజకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

### శివనామ స్మరణతో మారుమ్రోగినా శివాలయాలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం బెంగళూరు ప్రధాన రహదారి ప్రక్కన కె బసవనపల్లి గ్రామములో ప్రశాంత వాతావరణంలో అనేక సంవత్సరాలుగా బసవేశ్వరస్వామి కొలువై ఉన్నారు. ఇటీవల కాలంలో ఆ బసవేశ్వరస్వామికి నూతనంగా ఆలయాన్ని నిర్మించి, ఆ స్వామికి ఎదురుగా శివ లింగ స్థాపన చేశారు. ఈ దేవాలయమును భూకైలాసంగాను, మరికొందరు రెండవ శ్రీశైలంగాను భావిస్తారు. అటువంటి సుప్రసిద్ధమైన క్షేత్రము నందు ఆ పరమేశ్వరుడి ప్రేరణతో హిమా లయ పర్వతాలలో కొలువుతీరిన విధముగా 43 అడుగుల మహాశివుని విగ్రహంగా ప్రసిద్ధి చెం దినది. మంగళవారం మహాశివరాత్రి పర్వదినాన పురస్కరించుకుని ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యల భక్తులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ వారు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం శివ నామ స్మరణతో మారం మ్రోగింది. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ సభ్యులు, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## చారుగుండ్ల శివ తేజ విజయ పరంపర



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : బాడీ బిల్డింగ్ లో చారుగుండ్ల శివ తేజ విజయ పరంపర కొనసాగుతున్నది. ఈసారి ఏకంగా 80 కే జీ ల విభాగం లో స్వర్ణం తో మొదటి స్థానము తో సత్తా చాటాడు. హైదరాబాద్ లో జరిగిన మిస్టర్ క్లాసిక్ బాడీ బిల్డింగ్ చాంపియన్ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ తరుపున పాల్గొని 80 కే జీ ల విభాగంలో స్వర్ణము తో మొదటి స్థానము దక్కించుకొని విజయ కేతనం ఎగరవేసారు. అనంత పురము తరుపున బాడీ బిల్డింగ్ పోటీలలో వరుస విజయాలతో దూసుకొని వెళ్తున్న చారుగుండ్ల శివ తేజ ఈ నెల 28 వ తేదీన బెంగళూరు లో జరిగే మిస్టర్ ఇండియా లో సత్తా చాటుతానని అనంత పురము పేరును జాతీయ స్థాయి లో పేరు తీసుకురావడమే తన లక్ష్యమని , ఇందుకోసం తీవ్రంగా కృషి చేస్తున్నానీ తెలియజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు రాయదుర్గం మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ , టీచర్ అరుణ , వైద్య అధికారులు నగరవాసులు హర్షం వ్యక్తము చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాలయ్య ఎక్కడున్నా ఆయన నిఘా కన్ను హిందూపురం వైపే

**- ఎమ్మెల్యే చొరవతో రూ.25 లక్షల విలువ చేసే సీసీ కెమెరాలు పంపిణీ**

**- ప్రజాప్రయోజనాలు కోసం బాలయ్య కట్టుబడి ఉంటారు - డీఎస్పీ, మున్సిపల్ చైర్మన్**



**హిందూపురం మేజర్ న్యూస్:** బాలయ్య ఎక్కడున్నా ఆయన నిఘా కన్ను హిందూపురం వైపేనని మున్సిపల్ చైర్మన్, డివిప్సి పేర్కొన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని హిందూపురం ప్రజల శాంతి బద్రతల కోసం ప్రజా ప్రయోజనం దృష్ట్యా హైదరాబాదుకు చెందిన గ్రీన్ కో కంపెనీ ఆధ్వర్యంలో హిందూ పురం పట్టణానికి 25 లక్షల విలువగల 150 వైర్లెస్ కెమెరాలను సబ్ డివిజన్ పోలీసులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే నివాసం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రీన్ కో ప్రతినిధి శివ,మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఈ .రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తి గత కార్యదర్శి బాలాజీ తదితరులు డి.ఎస్.పి మహేష్ కు సీసీ కెమెరా లను అందజేశారు. ఈ సందర్భం గా డివిప్సి మహేష్ మున్సిపల్ చైర్ పర్సన్ రమేష్ కుమార్ మాట్లాడు తూ హిందూపురం ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కట్టుబడి ఉంటారని గతంలో నుంచి అనేక సందర్భాల్లో తన సొంత నిధులతో హిందూపురం ప్రజలకు కావలసిన వాటిని అమర్చడం జరిగిందని గతంలో కరోనా సమయంలో కూడా మూడు కోట్ల విలువచేసే మందులు ,వైద్య పరికరాలు అందజేయడం జరిగిం దన్నారు. పోలీస్ శాఖ వారి అభ్యర్థన మేరకు నేరాలు అరికట్టడానికి శాంతి భద్రతలు మరింతగా పరిరక్షించడానికి కోసం పట్టణంలో అవసరమైన చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నందమూరి బాలకృష్ణ ను సంప్రదించగా ఆయన ప్రత్యేక దృష్టితో గ్రీన్ కో కంపెనీ వారితో మాట్లాడి ఉచితంగా అందజేయడం హర్షనీయమని కొని యాడారు. అనంతరం గ్రీన్ కో ప్రతినిధి శివను పోలీసులు ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ వారు బాలయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ నాయుడు, టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరీం, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సంగమేశ్వర స్వామి నూతన రథోత్సవ నిర్మాణానికి రూ.75 వేలు విరాళం

**- బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ - ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పిలుపు**



కూడేరు మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గం కూడేరు స్థానిక మండల కేంద్రంలోని మహా పుణ్యక్షేత్రమైన భక్తుల కొంగు బంగారం గా విడజల్లుతున్న శ్రీ జోడు లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథం నిర్మాణము కొరకు బిజెపి అనంతపురం జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో సంగమేశ్వర స్వామి నూతన రథంకుగాను దాదాపు 75 వేల రూపాయలు బుధవారం రథం నిర్మాణం కొరకు దేవాలయం జీజీవనోధార కమిటీ సభ్యులకు అందజేయడం జరిగినది, ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన స్వామి వారి భక్తులు, బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ 25వేల రూపాయలు, గోసుల భార్గవ రాముడు 25 వేల రూపాయలు, అశ్వర్థ నారాయణ రెడ్డి, రియల్ ఎస్టేట్ బిజినెస్ 25 వేల రూపాయలు సంగమేశ్వర స్వామి నూతన రథమునకు విరాళాలు అందజేశారు, ఈ సందర్భంగా కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ సొంత మండలం కూడేరు గ్రామపంచాయతీ పరిధిలోని కదదరకుంట గ్రామ నివాసిగా మహాదేవుడు కోరిన వరములను నొసగే ముక్కంటి ఈశ్వరుడు, పార్వతీ పరమేశ్వరులు కలసి జోడు లింగాల పుట్టు రూపముతో వెలిసియున్న శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి దేవాలయమునకు నా వంతు సాయిశక్తుల కృషి చేస్తానని , మాకు తెలిసిన బంధుమిత్రులు తో కలిసి ఆలయం డెవలప్మెంట్ కోసం వారి ద్వారా విరాళాలు స్వామికి అందజేపిస్తానని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు, త్వరలో మరి కొంతమందితో నూతన రథం నిర్మాణం చేపట్టుటకు విరాళాలు కూడేరు గ్రామ పెద్దలకు త్వరలో దాతల ద్వారా వారికే అందజేసేలాప్రయత్నం చేస్తున్నట్లు విలేకరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతన రథం నిర్మాణం కమిటీ సభ్యులు, మల్లికార్జున నాయుడు, బోయ సంగప్ప, కూడేరు బిజెపి మండల అధ్యక్షులు ఇప్పేరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# హర హర మహాదేవ శంభో శంకర

**- మార్మోగిన శివనామస్మరణ - భక్తులతో నిండిన శివాలయం**





కదిరి, మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బుధవారం కదిరి పట్టణంలో శివాలయం తో పాటు, సైదాపురం వద్దనున్న ఆంజనేయస్వామి గుడి ఆవరణలో వెలసిన శివాలయం లో భక్తులు తెల్లవారుజామున అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొని శివపార్వతులను దర్శించుకోవడం జరిగింది. ఆలయాల అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులు నామస్మరణ చేయడంతో ఆలయ ఆవరణ మార్మోగింది. అలాగే పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం భక్తులతో నిండింది. మహాశివరాత్రి ని పురస్కరించుకొని భక్తులు విరివిగా ఆలయానికి చేరుకుని పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. శివాలయం భక్తులకు ఇబ్బందులు లేకుండా కదిరి పట్టణ సిఐ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చర్యలు నిర్వహించారు. అలాగే మరకత మహాలక్ష్మి దేవస్థానం లో అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పరమేశ్వరుని దర్శించుకుని అష్టోత్తర శతనామాలతో పూజలు చేశారు. మహాశివరాత్రి పురస్కరించుకొని శివాలయాన్ని అంగరంగ వైభవంగా విద్యుత్ దీపాలంకరణ గావించి కొత్త శోభతో వెలుగులు విరజిమ్మాయి. తెల్లవారుజాము నుండి అర్చకులు శివలింగానికి క్షీరాభిషేకం, విశేష పూజలు చేశారు. పట్టణానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి చేరు కొని శివ దర్శనం చేసుకోవడం జరిగింది. మహిళా భక్తులు శివనామ స్మరణ చేస్తూ ప్రమిదలు వెలిగిస్తూ మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ఉపవాసంతో స్వామి వారి సన్నిధికి చేరి పూజలు చేయడం జరి గింది. స్వామివారి దర్శ నానికి వచ్చిన భక్తు లకు ఆలయాల అర్చకులు తీర్థ ప్రసాదాలు అంద జేశారు.



రాత్రంతా ఆలయా లలో భజన సం కీర్తనలు నాటక ప్రదర్శన లు నిర్వహించి భక్తు లు జాగరణ చేశారు.

# శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు








**-భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు**

**ధర్మవరం మేజర్ న్యూస్:** శివరాత్రి పర్వదినాన్ని బుధవారం పట్టణం. లోని శివాలయాలు కిటకిటలాడాయి. ఈ సందర్భంగా భక్తుల శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు చేసేందుకు భక్తులు బారులు తీరారు. గాంధీనగర్, శివా నగర్,ప్రియాంక నగర్, కొత్తపేట, కాశీ విశ్వనాథ్, మార్కెట్ యార్డ్, వైయస్సార్ కాలనీ, చెరువు కట్టపై శివాలయా లతో పాటు చెన్నకేశవ స్వామి, కన్యకా పరమేశ్వరి దేవి, లోని కోట చౌడేశ్వరి దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పాలాభిషేకం, రుద్రాభిషేకం, పుష్పాభిషేకం, గంధాభిషేకం, తదితర పూజా కార్యక్రమాలను వేద పండితులు నిర్వహించారు. అదేవిధంగా శివాలయాలన్నీ విద్యుత్ అలంకరణలతో దేదీప్య మానంగా విరజిల్లాయి. ఆలయాల్లో మహిళలు దీపారాధన చేశారు. శివాలయాల్లో ధ్వజస్తంభం వద్ద మహిళలు దీపాలు వెలిగించి మొక్కుబడులు తీర్చుకున్నారు. మార్కెట్ యార్డ్ సమీపంలోని నీలకంటేశ్వరుడి ఆలయంలో స్వామివారికి భక్తుల చేత పాలాభిషేకం చేయించారు. రాత్రి జాగారం చేయడానికి ఆలయాల్లో భజన కార్యక్రమాలు, పౌరాణిక నాటకాలు, తోలుబొమ్మలాట, హరికథలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

**అంగరంగ వైభవంగా రథోత్సవం:**

ధర్మవరం పట్టణంలోని తిక్క స్వామి నగర్ లో గల శివనగర్ శివాలయంలో శివునికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, హెూమాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పార్వతీ పరమేశ్వరులను ప్రత్యేకంగా అలంకరించిన రథంలో ఉంచి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం మడుగు తేరును టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు లు లాగారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు రథోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం పట్టణంలో అతి పురాతన దేవాలయంగా పేరుగాంచిన కాశీ వవిశ్వనాథ స్వామి దేవాలయంలో సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి రమేష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కైప ద్వారకానాత శర్మ ఆధ్వర్యంలో ఆ దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అదేవిధంగా చక్రవర్తి థియేటర్ సమీపంలో ఉన్న కాలభైరవ స్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా ఉదయం నుంచే స్వామివారికి బిల్వార్చన, తులసి అర్చన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

## స్కూటీ దగ్ధం

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని సుందరయ్యనగర్లో మం గళవారం అర్ధరాత్రి సంజీవరెడ్డికి చెందిన స్కూటిని గుర్తుతెలియని వ్యక్తులు నిప్పటించారు. బాదితుడు సంజీవరెడ్డి తెలిపిన వివరాలమేరకు....ప్రతి రోజులాగానే స్కూటిని తన ఇంటిముందు పార్కింగ్ చేశాను.. అయితే బుధవారం తెల్లవారుజామ న లేచిచూసే సరికి స్కూటి కాలిబూడిదైంది. దీంతో టూటౌన్ పోలీసుస్టేషన్లో పిర్యాదు చేశానన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



## శివ పార్వతుల కళ్యానోత్సవం...

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలో కమ్మవారిపల్లి రోడ్డు శివాలయంలో జరిగిన శివ పార్వతుల కళ్యానోత్సవం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వరావు పాల్గొన్నారు. మహాశివరాత్రి పండుగ సందర్భంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణంలో పాల్గొన్న ఆయనకు ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కళ్యానోత్సవంలో పాల్గొని పూజ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి యువశేఖర్, బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ నరేష్, కట్టానారాయణ, వృషభ దేవుడు మరియు ఇతర నాయకులు శివాలయం కాలనీ వాసులు పాల్గున్నారు.



## పి ఎస్ యు రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక

**-విద్యారంగ సమస్యలపై పోరాటల్లో ముందుండాలి**
**-పిఎస్ యు జాతీయ కార్యదర్శి మహమ్మద్ షఫీఉల్లా**




**ధర్మవరం మేజర్ న్యూస్:** విద్యారంగ సమస్యలపై పోరాటల్లో ప్రగతిశీల విద్యార్థి సంఘం ముందువుందలని పిఎస్ యు జాతీయ కార్యదర్శి మహమ్మద్ షఫీ ఉల్లా కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో ని ఎన్ జి వో హెూంలో జరిగిన రెండవ రోజు రాష్ట్ర మహాసభ ముగింపు సమావేశం లో మాట్లాడుతూ విద్యా సంస్థలు ప్రారంభించి తొమ్మిదినెలలు నెలల పూర్తి కావస్తుంది. నేటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిధులు కొరత కారణంగా చూపుతూ విద్యార్థులకు అందవలసిన తల్లికి వందనము స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం చాలా అన్యాయం అన్నారు. అలాగే యూజీసీ చేపడుతున్న ఉమ్మడి పీజీ సెట్ రద్దు చేయాలని కోరారు. ఆర్ ఎస్ పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు మాట్లాడుతూ రాష్ట్రములో అత్యంత వెనుకబడిన రాయలసీమ జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నూతన కమిటీని ప్రకటించడం జరిగింది . నూతన అధ్యక్ష కార్యదర్శులుగా మంజుల నరేంద్ర,సుబ్బరాయుడు ఉపాధ్యక్షులుగా సురేష్,చంద్ర సహాయ కార్యదర్శులుగా నరసింహ, అయ్యన్న కమిటీ సభ్యులుగా నందకిశోర్, గోపి, రాంచరణ్, ప్రసాద్, మురళి కేశవ, అఖిదానంద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## 1000 మందికి భోజనం పంపిణీ..

**విఎస్వి ఫౌండేషన్ సంస్థ ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పండుగను దృష్టిలో ఉంచు కొని పట్టణంలోని శివానగర్లో గల శ్రీ బచ్చు నాగంపల్లి కాశీ విశ్వనాథ స్వామి రథోత్సవం సందర్భంగా వి ఎస్ వి ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో భోజనం పంపిణీను నిర్వహించినట్లు ప్రతినిధులు బుడగ వెంకట నారాయణ, వేణుగోపాల్, పాలగిరి శ్రీధర్, పూలశెట్టి రవికుమార్ తెలిపారు. ఈ భోజనం ప్యాకెట్లను వన్ టౌన్ ఎస్ఐ కేతన్న తోపాటు మధు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కొత్త ప్రసాద్, నవీన్, రమేష్, శ్రీనివాసులు, వెంకటస్వామి, రాజా, విజయభాస్కర్, రవి, ఓం శివ తదితరులు పాల్గొన్నారు.




## బసవేశ్వర ఆలయంలో శివరాత్రి వేడుకలు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల బసవేశ్వర ఆలయంలో అర్చకులు దత్తు స్వామి ఆధ్వర్యంలో శివరాత్రి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు శివలింగానికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ గావించారు. అనంతరం దత్తు స్వామి మాట్లాడుతూ హిందువులకు ముఖ్యమైన పండుగ శివరాత్రి అని, శివుని భక్తితో కొలిస్తే సకల కష్టాలు తొలగుతాయని తెలిపారు. భక్తుల సహాయ సహకారాలతో శివరాత్రి వేడుకలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు పాల్గొన్నారు.



## నేరేడు చెట్లు నరికివేత

**తాడిపత్రి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చుక్కలూరు గ్రామంలో రైతు మేడికుర్తి శ్రీనివాసులు చెందిన 43 నేరేడు చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం నరికి వేశారు. బాధితుని వివరాల మేరకు తన సొంత పొలం నందు మామిడి, జామ, నేరేడు చెట్లు సాగు చేస్తున్నట్టు తెలిపారు. వీటిలో 70 నేరేడు చెట్లు నాటినట్లు తెలిపాడు. ఎంతో ఆప్యాయంగా సాగు చేస్తుండే వాడిని అని చెట్లు చేతికొచ్చే సమయానికి 43 చెట్లను నరికి పొట్టన పెట్టుకున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన స్థలానికి రూరల్ పోలీసులు చేరుకుని బాధితుని వివరాల మేరకు పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.



## నలుగురు కమర్షియల్ ట్యాక్స్ అధికారుల సస్పెన్షన్



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణం రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం లోని పలు అవినీతి ఆరోపణలపై నలుగురు కమర్షియల్ ట్యాక్స్ అధికారులు సస్పెన్షన్ గురయ్యారు. వ్యాపారులతో కుమ్మక్కై టాక్స్ ఎగరేస్తూ సొమ్ము చేసుకుంటున్న సి టి ఓ కృష్ణవేణి తో పాటు ముగ్గురు డీ సీ టీ వో లు రాజశేఖర్ రెడ్డి, మధుసూదన్ ఇంతియాజ్ పై సస్పెన్షన్ వేటు వేశారు.ఆ శాఖ ఉన్నతాధికారులు హిందూపురంలో మరికొన్ని చోట్ల వ్యాపారులను ఇబ్బంది పెడుతూ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు అందడంతో ఈనెల 17 న రహస్యంగా ఒక నిఘా టీం విచారించి నివేదికను ఉన్నతాధికారులకు అందించారు. ఆరోపణలు రుజువు కావడంతో నలుగురు అధికారులపై సస్పెండ్ చేస్తూ కమర్షియల్ టాక్స్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## వీధి దీపాలు ఏర్పాటు



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని చందకచర్ల గ్రామంలో బుధవారం సర్పంచ్ ఆధ్వర్యంలో పాతవీధిదీపాల స్థానంలో కొత్త విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. శివరాత్రి పండుగ పురస్కరించుకొని ఏర్పాటు గ్రామంలో ప్రసిద్ధి చెందిన శివాలయం వద్ద పాత విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో వాటి స్థానంలో నూతన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలు, భక్తులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రాన్స్ ఫార్మర్ చోరీకి విఫలయత్నం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిది లోని ఉబిచెర్ల గ్రామంలో గ్రామానికి విద్యుత్ సరఫరా అవుతున్న ట్రాన్స్ ఫార్మర్ ను మంగళవారం అర్ధ రాత్రి అపహారిం చెందుకు దుండగులు ప్రయత్నం చేస్తుండగా, గ్రామస్తులు గమనించడం తో దొంగలు పరార్ అయినట్లు గ్రామస్తులు తెలిపారు. గడిచిన కొద్దీ నెలల్లోనే మండల వ్యాప్తంగా వ్యవసాయ బోరుబావులు వద్ద పరికరాలు, డ్రిప్ పైపులను దుండగులు చోరీకి పాల్పడుతున్నారు. దీనితో రైతులు రైతులు భయబ్రాంతులకు గురవుతున్నారు. పోలీసులు రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహించాలని మండల ప్రజలు విన్నవించుకుంటన్నారు.

## ఘనంగా శివరాత్రి మహోత్సవ పూజలు



నల్లమాడ, మేజర్ న్యూస్ :మహా శివరాత్రి పండు గను పురస్కరించుకుని మండల వ్యాప్తం గా అన్ని గ్రామాల్లో ప్రజలు శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నారు. ముఖ్యంగా రాగానిపల్లి లో ఉన్న శివాలయం, నల్లమాడలో ఉన్న శివాల యం, వంకర కుంట సమీపాన ఉన్న శివాలయం దేవాలయాలలో పూజలు పెద్ద భక్తులు ఘనంగా నిర్వహించారు. నల్లమాడ సీఐ నరేందర్ రెడ్డి వంకర కుంట సమీపాన ఉన్న శివాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించి కాయ కర్పూరం సమర్పించి భక్తులతోపాటు పాలరాతి మహా స్పటిక లింగం దర్శనాన్ని చేసుకున్నారు. రాత్రికి ఆయా శివాలయాలలో జాగరణ నిర్వహించి వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన ప్రసాదాలు ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ఆలయాల వద్ద ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు గ్రామాల్లో పర్యటించి చర్యలు చేపడుతున్నారు.

## ఘనంగా మహా శివరాత్రి వేడుకలు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల వ్యాప్తంగా మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ భవాని శంకరుల దేవాలయంలో పార్వతి పరమేశ్వరులకు భక్తాదులు ప్రత్యేక అభిషేకాలు మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలోని అశ్వర్థ నారాయణుడి కట్టకు , శ్రీ విఘ్నేశ్వరుడికి, శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహంలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీ ఋష్యశృంగమహాముని కొండపైన వెలసిన ఆ ఋషింగమయ్య స్వామికి తెల్లవారుజాము నుండే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.శ్రీ దోన రామేశ్వరం కొండపైన వెలసిన శ్రీ ధోన రామేశ్వర స్వామికి ఆలయ అర్చకులు సుబ్బరంగయ్య స్వామి ఆధ్వర్యంలో విశేష పూజలను నిర్వహించారు. మండల వ్యాప్తంగా వున్న దేవాలయాలలో మహా శివరాత్రి వేడుకలను భక్తాదులు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.శివాలయాలను సుందరవందనంగా పూలతో అలంకరించడం జరిగింది. పూజలలో పాల్గొన్న భక్తాదులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది.

# శివనామ స్మరణతో మార్మోగిన గవిసిద్దేశ్వరుడు ఆలయం

**- గవి సిద్దేశ్వరునికి పోటెత్తిన భక్త పరవశం - ఆంధ్ర, కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు**

**- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు కల్పించిన ఆలయ కమిటీ సభ్యులు పోలీసులు**

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా మండలం లోని సిద్దాపురం గ్రామానికి సమీపంలోనే అటవి ప్రాంతంలో వెలసిన ప్రసిద్ధి చెందిన శ్రీ గవి సిద్దేశ్వరుడి ఆలయం బుధవారం ఉదయం నుంచి భక్తులు ఆలయంలో కిటికీలు ఆడారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం నుంచి స్వామి వరకు పవిత్ర గంగా జలాలతో అభిషేకం , బిల్వర్చన, రుద్రాభిషేకం , పుష్ప అలంకరణ, ప్రత్యేక పూజలు, నిర్వహించి స్వామివారిని అలంకరణ చేశారు. గవి సిద్దేశ్వరడు కి ప్రతి సంవత్సరం మహా శివరాత్రి పర్వదినాన్ని వైభవంగా నిర్వహించడం ఆనవైతిగా వస్తోంది. ఈ క్రమంలో ఆంధ్ర, కర్ణాటకలోనే చలికేరి, హెూస్పేట్, గంగావతి, మొలకమూరు, బళ్లారి, తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు, రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ పర్యవేక్షణ, హీరేహాళ్ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పటిష్ట బందోబస్తు నిర్వహించారు. శివరాత్రి పర్వదినాన్ని జాగారణ చేస్తూ అక్కడ భజన కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యులు భక్తులతో కలిసి నిర్వహిస్తారు. ఇలా గవి సిద్దేశ్వరునికే ప్రతి సంవత్సరం మాదిరిగానే శివరాత్రి ఉత్సవాలు జరగడం ఆనవైతి. ఆలయంలో కింద భాగాన కొనలో గంగమ్మకు భక్తులు పూజలు చేసి, 108 లింగాల చుట్టూ, గవి



సిద్దేశ్వరునికే భక్తులు పూజిస్తారు. ఎటువంటి ఘటనలు జరగకుండా సీఐ కే. వెంకటరమణ, ఎస్సై ప్రసాద్ రెడ్డి బందోబస్తు నిర్వహించారు.



# శివనామ స్మరణతో మారు మ్రోగిన శివాలయాలు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : హిందూ సంస్కృతి సాంప్రదాయా లలో అత్యంత ప్రాముఖ్యత, పవిత్రమైన మహా శివరాత్రి పర్వదిన సందర్భం గా మండల పరిధిలోని శివాలయాలలో ప్రత్యేకంగా అలంకరించిన పరమ శివుడిని దర్శించుకుని, మొక్కులు తీర్చుకోవడానికి తెల్లవారు జాము నుండి భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శివ నామస్మరణతో దేవాలయాలు మారుమ్రోగి పోయాయి. స్థానిక హరిహర దేవాలయము, పార్శ్వ లింగేశ్వర స్వామి దేవాల యము, శ్రీ పంచగిరి ఉషా దేవాలయాలలో పూజారులు పరమ శివుడిని ప్రత్యేక అలంకరణలతో అభిషేకాలు పూజలు నిర్వహించారు. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పర మశివుడ్ని దర్శించు కొని తీర్థప్రసాదాలు



స్వీకరించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా హరిహర దేవాలయంలో భక్తుల కోరిక మేరకు తెల్లవారుజాము నుండి రుద్ర అభిషేకాలు, పూజలు నిర్వహించడం జరిగిందని, సాయం కాలం సహస్ర దీపాలంకరణ, శివరాత్రి జాగరణ లో భాగంగా అర్ధరాత్రి మహాన్యాస పూర్వక ఏకవార వృద్ధాభి షేకాలు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు పూజారి రఘునాథ్ శర్మ తెలిపారు. భక్తుల జాగారణ నిమిత్తం ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**- ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**

మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం వద్ద బుధవారం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఏడు మంది లబ్ధిదారుల కు 5,20,761 రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలోని . పేద ప్రజలు చికిత్స కోసం బయట అప్పులు చేసుకుని ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్స చేయించామన్నారు . కూటమి ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో మంది పేద ప్రజలు చికిత్స చేయించుకున్న బిల్లుల కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే ప్రభుత్వం సకాలంలో చెక్కులు పంపిణీ చేయడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు., చెక్కు లను అందచేసి తమను ఆర్థికంగా సహాయపడినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండు స్వామి



లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జడ్పిటిసి సభ్యులు, మండల కన్వీనర్లు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు,క్లస్టర్ ఇంచార్జీలు, టిడిపి బిజెపి జనసేన నాయకులు, లబ్ధిదారులు తదితరులు.పాల్గొన్నారు.

# వీర నారాయణ స్వామి పరుష సందర్భంగా అదనపు పోలీసు బలగాలు

**- సీఐ శివరాముడు**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మహాశివరాత్రి మరుసటి రోజున మండల పరిధిలోని సంకేపల్లి పరుసమానులలో నిర్వహించే వీరనారాయణ స్వామి పరుస లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, భక్తులకు, వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది తలె త్తకుండా అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేసినట్లు ముదిగుబ్బ పట్టణ సీఐ శివరాముడు తెలిపారు. పరుస లోనికి రాకపోకలు సాగించడానికి, ట్రాఫిక్ నియంత్రణ కోసం సంకేపల్లి మీదుగా ద్విచక్ర వాహనాలు, ఎద్దుల బండ్లు కు, కమ్మవారి పల్లి మీదుగా కార్లు జీపులు బొలె రోలు వంటి వాహనాల రాకపోకల కోసం ట్రాఫిక్ ను మళ్ళిం చడం జరిగిందన్నారు. వాహనాల కోసం ప్రత్యే క పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసులు అప్రమత్తంగా ఉండి వీర



నారాయణ స్వామి పరస ప్రశాంతంగా జరిగేలా విధులు నిర్వహించాలని సిబ్బందికి తెలిపారు.

# అధికార పార్టీ నేతల సిఫార్సు ఉన్న వారికే సబ్సిడీ రుణాలు

- అధికారులు కేవలం దరఖాస్తులు తీసుకోవడం.. పర్యవేక్షణ మాత్రమేనా ?
- ఒక్కో గ్రామ పంచాయతీకి నాలుగైదు యూనిట్లు కేటాయిస్తే... దరఖాస్తులు మాత్రం వందల్లో
- ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎవరికి ఒకే చేశారోనని దరఖాస్తుదారుల్లో టెన్షన్
- ఇప్పటికే సబ్సిడి రుణాల లబ్ధిదారుల ఎంపిక ప్రకియ పూర్తీ.?

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఐదు సంవత్సరాలు తరువాత కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన ఏడు నెలల్లోనే బీసీ,ఈబీసీ,కమ్మ, కాపు, రెడ్డి, వైశ్య, క్షత్రియ, బ్రహ్మణ,కుమ్మర శాలివాహన కార్పొరేషన్ల ద్వారా ఆయా కులాల్లోని యువతి, యువకులకు సబ్సిడితో స్వయం ఉపాధి రుణాలు, జనరిక్ మెడికల్ షాపులు మంజూరు చేసి ఆర్థిక బలోపేతానికి శ్రీకారం చుట్టింది. గత నెలలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ ఆదేశాల మేరకు అనంతపురము జిల్లాలోని బీసీ కార్పొరేషన్ ఈడి సబ్సిడి రుణాల కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకునేందుకు నోటిఫికేషన్లు విడుదల చేశారు. గడువులో గా బీసీ,ఈబీసీ,కమ్మ, కాపు, రెడ్డి, వైశ్య, క్షత్రియ, కుమ్మర శాలివాహన కార్పొరేషన్ల ద్వారా సబ్సిడి రుణాల కోసం ధరఖాస్తు చేసుకున్న ఆయా కులాల యువతి,యువకులకు ఈనెల 21,22 తేదీలల్లో మండల స్థాయిలో ఎంపీడీవోలు, మున్సిపాలిటిల్లో కమిషనర్లు, బ్యాంకర్ల సమక్షంలో సర్టిఫికెట్ల పరిశీలన చేసి దరఖాస్తులు కూడా స్వీకరించి ఇంట్వారులు నిర్వహించారు. ఆ తర్వాత 23 తేదీ నుంచి 25 తేదీ వరకు సబ్సిడి రుణాల లబ్ధిదారుల ఎంపిక జాబితా కూడా అన్ని మండలాలు, మున్సిపాలిటిల్లో కూడా పూర్తయింది. ఈ జాబితా జిల్లా బీసీ కార్పొరేషన్ కార్యాలయానికి పంపనున్నారు. అయితే ఇక్కడే సబ్సిడి రుణాల లబ్ధిదారుల ఎంపిక ప్రకియ పూర్తిగా ఆయా నియోజకవర్గాలోని అధికార పార్టీ మంత్రులు, ఎంపీ,ఎమ్మెల్యేలు,పార్టీ ముఖ్య నేతలు సిఫార్సులు చేసిన వారికే గ్రామాలు, మున్సిపాలిటిల వారిగా ఎంపిక చేసినట్లు సమాచారం. ఇక్కడ కేవలం మండల,మున్సిపాలిటిల్లో ఎంపీడీవోలు, కమిషనర్లు కేవలం దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటార్వ్యులు నిర్వహించి దరఖాస్తులు పరిశీలించడం... పర్యవేక్షణ చేయడం తప్ప... ఎవరైనా సబ్సిడి రుణం మంజూరు



చేయమని అడిగితే మా చేతుల్లో ఏమి లేదని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తెలియజేస్తుం డటం విశేషం.

ఒక్కో గ్రామ పంచాయతీకి సబ్సిడి యూనిట్లు నాలుగైదు కేటాయిస్తే..దరఖాస్తులు మాత్రం వందల్లో జిల్లాలోని బీసీ,ఈబీసీ,కమ్మ, కాపు, రెడ్డి,క్షత్రియ, బ్రహ్మణ కుమ్మర శాలివాహన కార్పొరేషన్ల ద్వారా 2,297 స్వయం ఉపాధి సబ్సిడి యూనిట్లు మంజూరు అయ్యాయి. ఆన్‌లైన్ దరఖాస్తు చివరి నాటికి అన్ని కార్పొరేషన్ల కు 22,541 మంది దరఖాసు చేసుకున్నారు. జిల్లాకు కేటాయించిన స్వయం ఉపాధి సబ్సిడి యూనిట్లను మరలా మండలాల వారిగా, మున్సిపాలిటి వారిగా కేటాయించారు. మండలాల నుంచి గ్రామాల వారిగా, మున్సిపాలిటిల నుంచి వార్డుల వారీగా కేటాయించిన యూనిట్లు కేటాయించారు. ఇందులో ఒక్కో మండలానికి 50నుంచి 60 యూనిట్లు కేటాయించగా, మున్సిపాలిటిల్లో యూనిట్ల సంఖ్య మరింత ఎక్కువగా ఉంది. ఒక్క గ్రామ లేదా ఒక్క వార్డుకు 4 నుంచి 6 వరకు సబ్సిడి రుణాలు యూనిట్లు కేటాయించగా... ఇందులో ఒక్క గ్రామ పంచాయితీ నుంచి వందల సంఖ్యలో ధరఖాస్తులు వచ్చాయి. ఇంటార్వ్యాలు జరిగిన రెండు రోజులు కూడా ఎంపీడీవో,మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తుదారులతో కిటకిటలాడాయి. దరఖాస్తుదారులు కూడా ఐదేళ్ల తరువాత ప్రభుత్వం ఎంతో ఆశతో తమకు కూడా సబ్సిడి రుణాలు మంజూరవుతాయని ఎంతో ఆశపెట్టుకున్నారు. అయితే ఇక్కడ లబ్ధిదారుల ఎంపిక కూడా పూర్తిగా అధికార పార్టీ ప్రజాప్రతినిధుల మద్దతు ఉన్న వారికే ఎంపిక చేస్తుండటంతో మిగిలిన దరఖాస్తు దారులు ఎంతో నిరాశ, నిస్పృహాలు వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని గ్రామాలు, వార్డుల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య ప్రజాప్రతినిధులు సబ్సిడి రుణాల కోసం అధికార పార్టీ చెందిన వారే ఎక్కువ మంది పోటి పడటంతో...ఎవరి ఒకే చేశారో...ఎవరిని రుణం వస్తుందోనని మరికొంత మంది దరఖాస్తుదారులు టెన్షన్ పడుతున్నారు. ఇప్పటికే సబ్సిడి రుణాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఎంపీడీవో, మున్సిపాలిటి కమిషనర్ కార్యాలయాల్లో పూర్తి కావడంతో... నేడు,రేపో ఆయా కార్యాలయాల వద్ద సబ్సిడి రుణాలకు ఎంపికైన లబ్ధిదారుల జాబితా కూడా ప్రదర్శించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ జాబితా విడుదల కోసం ఎమ్మెల్యేలు, ఎంపీలు సిఫార్సులు ఉన్న వారితోపాటు, మిగిలిన లబ్ధిదారులు కూడా ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

జనం కోసమే సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 6301107116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

## పేద మహిళకు అండగా ఎమ్మెల్యే దగ్గుపాటి

- మాట ఇచ్చిన నెల రోజుల్లోనే తోపుడుబండి అందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఎమ్మెల్యే దగ్గుపాటి సహకారం మరువలేనన్న సుజాత

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** పేదరికంలో ఉన్నాను.. తోపుడుబండి అద్దెకు తీసుకుని చిరు వ్యాపారం చేసుకుంటు న్నాననని.. నాకు సాయం చేయండని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను కోరిన మహిళకు సొంత ఖర్చులతో తోపుడు బండి అందించారు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్. గతనెల 21న అశోక్ నగర్ లో దగ్గుపాటి మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. అశోక్ నగర్ కి చెందిన సుజాత ఆమె భర్త నాగభూణం ఎమ్మెల్యేని కలిశారు. తాము పేదిరికంలో ఉన్నామని.. బాడుగబండి వలన భారమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సొంతంగా బండి ఉంటే..వ్యాపారం చేసుకుం టామని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా.. నా సొంత ఖర్చులతో బండి ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి రుణ సౌకర్యం కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆ మహిళకు శివరాత్రి రోజున తోపుడుబండిని అందించారు. అర్బన్ కార్యాల యానికి ఆ మహిళను పిలిపించి..ఎమ్మెల్యే టీడీపీ నాయకులతో కలిసి బండి అందజేశారు. కొత్త బండి చూసిన సుజాత సంతోషంతో ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే రుణ సౌకర్యం కూడా కల్పిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూజతకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు మణికంఠ బాబు, ఉప్పర నారాయణ స్వామి, గురు, మనోహర్, కట్టుబడి బాబాజీ, కదిరప్ప పాల్గొన్నారు.




## శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి శోభ..

- బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి దంపతులు, ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి దంపతులు



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** హర హర మహదేవ శంభో శంకర... నమః శ్శివాయ అంటూ తాడిపత్రి పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలిసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం శివరాత్రి శోభ ను సంతరించుకుంది. శివరాత్రి బ్రహ్మోత్సవాలు జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.

గర్భగుడి, ఆలయ మండపం, పరిసర ప్రాంతాల్లో వివిధ రంగుల పూలతో విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా భక్తులకు కనువిందు చేసింది. శివరాత్రి మాఘ మాస బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని అర్చకులు తెల్లవారుజామున శివపార్వతుల స్వామివార్లకు అర్చనలు, అభిషేకాలు, మహా మంగళారతులు నిర్వహించారు. స్వామివారి దర్శనానికి భక్తులు తెల్లవారుజామున నుంచే బారులు తీరారు.

బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, ఏఎస్పి
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి దంపతులు, ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి పాల్గొన్నారు. అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## జిల్లా ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు : ఎస్పీ వి.రత్న

- మహాశివరాత్రి వేడుకల సందర్భంగా శైవ క్షేత్రాల వద్ద తెల్లవారుజాము నుంచి విధులలో నిమగ్నమైన పోలీసులు
- ఆలయ పరిసర ప్రాంతాలలో నిఘా కోసం డ్రోన్లు , సోలార్ సిసి కెమెరాస్ వినియోగం
- భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలోని శివాలయాలలో జరుగుతున్న ఉత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాట్లు సిద్ధం చేశారు ఆలయాల , క్యూ లైన్ల వద్ద, పార్కింగ్ ప్రదేశాల వద్ద , ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేకుండా తెల్లవారుజాము నుంచే తగు జాగ్రత్తలు చేపట్టారు.

బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ స్వయంగా పర్యవేక్షించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని , భక్తుల పట్ల గౌరవంగా మసులుకోవాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.

మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు పోలీస్ కుటుంబాలకు, మీడియా మిత్రులకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో ఈ శివరాత్రి పండుగను జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.





## వైభవంగా శివరాత్రి

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని భోగేశ్వరాలయంలో బుధవారం మహాశివ రాత్రి వైభవంగా జరిగింది. వేకువ జామున నుంచే గణపతి పూజ, పుణ్యాహవా చనం, గోపూజ, మహాన్యాస పూర్వక ఏకాదశవార రుద్రాభిషేకం, పంచామృతాభిషే కాలు నిర్వహించారు. స్వామి వారిని వివిధ పుష్పాలుతో ప్రత్యేకంగా అలంకరిం చారు. భక్తులకు స్వామి వారి దివ్య దర్శనం, తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. రాత్రి రథంపై స్వామి వారి ఉత్సవ విగ్రహంను కొలువుదీరిచ గ్రామోత్సవం నిర్వహిం చారు. భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.

## బీరలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



పరిగి మేజర్ న్యూస్: పెనుగొండ నియోజకవర్గం పరిగి పట్టణ కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ బీరలింగేశ్వర స్వామి దేవస్థానంలో సాయంకాలం ప్రత్యేక పూజా కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండల నాయకులు శాలువా కప్పి స్వాగతం పలికారు స్వామివారి దర్శనం చేసుకుని కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి అందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు కార్యకర్తల ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగిమరీ తెలుసుకొని అందరికి అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారుతి కన్వీనర్ గోవింద్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ నాగభూషణం తిరుమలేష్ గోవిందు రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తికి గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని అయ్యప్ప ఆలయం వద్ద 2 ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో వెంకటాపురం గ్రామానికి చెందిన సుధాకర్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన తనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి 108 సహాయంతో తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## యువకుడికి తీవ్ర గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరం లోని టవర్ క్లాక్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ ను ఢీకొనగా నగరానికి చెందిన రామకృష్ణ అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన అతనిని ఆటో సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : నగర శివారులోని ఎక్సోటిక్కా హెూటల్ సమీపంలో ద్విచక్ర వాహన అదుపు తప్పి బోల్తా పడి నగరంలోని రామ్ నగర్ కు చెందిన నర్సింహులు అనే వ్యక్తికి తీవ్ర గాయాల య్యాయి. గాయపడిన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## యువకుడికి గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్: నగరంలోని ఆర్ట్స్ కళాశాల సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడి ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండ మండలం కౌకుంట్ల గ్రామానికి చెందిన రాజేష్ అనే యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడిన తనిని అతని స్నేహితులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# భక్తులతో కిక్కిరిసిన అనంతేశ్వర స్వామి దేవాలయం

- 108 మంది దంపతులతో సహస్ర, లక్ష లింగార్చన..
- భక్తుల దర్శనార్థం ఆరడుగుల అమరనాథ మంచు లింగం ఏర్పాటు
- భక్తుల స్వహస్తాలతో అభిషేక కార్యక్రమాలు





అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం బెంగళూరు రోడ్డు లోని శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమం, అనంతేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి మహెూత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు జూటూరు అరవింద్, ఉపాధ్యక్షులు రత్నగిరి దేవరాజ్, కార్యదర్శులు కలవల మల్లికార్జున కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అనంతపురం జడ్జి హరిత, డి.ఎస్.పి వజ్రప్రసాద్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. బుధవారం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు అన్నంతేశ్వర స్వామి వారికి దాతల చేతుల మీదుగా నూతన రజిత బిల్వములతో మొదటి అర్చన నిర్వహించారు. అలాగే తొమ్మిది గంటలకు, 12 గంటలకు భక్తుల స్వహస్తాలతో అభిషేకాలను గావించారు. సాయంత్రం ఐదు గంటల నుండి గురువారం ఉదయం 6 గంటల వరకు లక్ష లింగ దర్శనం తో పాటు భక్తుల కోసం సాయంత్రం ఐదు గంటల నుండి గురువారం ఉదయం 6 గంటల వరకు ఆరడుగుల అమరనాథ మంచు లింగం ఏర్పాటు చేశారు. 108



నర్మదా సాలిగ్రామ లింగాలకు భక్తుల స్వహస్తములతో ఉచితంగా జలాభిషేకం నిర్వహించుకునే అవకాశాన్ని కల్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి సురేష్, కార్యవర్గ సభ్యులు మహేష్ గోపి లక్ష్మీనారాయణ ప్రసాద్ భాను, చెన్నకేశవులు, సత్యనారాయణ సుబ్బారావు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హరహరమహాదేవ శంభోశంకర

- శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు - ఉపవాస దీక్షలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

రాయదుర్గం, మేజర్ న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం నియోజక వర్గంలోని శివాలయాలు హరహరమహాదేవ శంభోశంకర, ఓం నమఃశివాయః అంటూ శివనామస్మరణతో మార్మోగాయి. ఈ సందర్భంగా విద్యుద్దీపాలం కరణలతో శైవాలయాలు సర్వాంగ శోభను సంతరించుకున్నాయి. ఉదయం నుండే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలో ప్రసిద్ధిగాంచిన జంబుకేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు అభిషేకం, లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని నేతాజి రోడ్డులో ఉన్న రామలింగేశ్వర స్వామి దర్శనం కోసం భక్తులు కిలోమీటర్ల మేర బారులుతీరారు. అలాగే డి.హీరేహాళ్ మండలంలోని గవిసిద్దేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది. శివాలయాల్లో సాయంత్రం 6 గంటల నుండి గురువారం ఉదయం 6 గంటల వరకు నిరంతర అభిషేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయా ఆలయాల అర్చకులు తెలిపారు. అలాగే గురువారం ఉదయం 7 గంటలకు రుద్రహెూమం, మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే బళ్ళారి. రోడ్డులోని నీలకంఠేశ్వర స్వామి దేవాలయం ప్రత్యేకంగా అలంకరించిన నీలకంఠేశ్వరుడు, శ్రీరాజ విద్యాశ్రమంలోని పాదరసలింగం, బసవేశ్వరస్వామి ఆలయం,





నగరేశ్వరస్వామి ఆలయం, చంద్రమౌళేశ్వర స్వామి ఆలయాల్లో భక్తులు శివుడిని దర్శించుకున్నారు. పట్టణంలోని శనీశ్వరాలయంతో పాటు. మండలం లోని మద్దానేశ్వర స్వామి ఆలయం, లింగాలబండ పశుపతినాధుని ఆలయం కూడా భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా భక్తులు ఉపవాసదీక్ష చేపట్టి రాత్రంతా భజనలు, భక్తి పాటలు, శివనామస్మరణతో జాగరణ చేశారు. శివరాత్రి ని పురస్కరించుకుని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పట్టణంలోని పలు శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# డాక్టరేట్ పట్టా పొందిన సామ్రాట్ మధుకు సన్మానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : గత నలభైసంవత్సరాల నుండి సమాజసేవలో తోపాటు నెట్వర్క్ బిజినెస్ లోనూ రాణిస్తూ పేదలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఆసియా ఇంటర్ నేష్నల్ కల్చరల్ రీసర్చ్ యూనివర్సిటీ ద్వారా గౌరవ డాక్టరేట్ పట్టాపొందిన సందర్భంగా డా.సామ్రాట్ మధు, పూజా దంపతులను బుధవారం వారి నివాసంలో ఎమ్మార్పీఎస్, ఎంహెచ్పి, వీహెచ్పీఎస్, మహిళ విభాగం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ సామ్రాట్ మధు భవిష్యత్తులో మరింత ప్రజలకు సేవలు అందించి, మరింత పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధిఓ. పెద్దన్న,స్వ



తంత్రకుమారి,నాగమ్మ,శ్యాంతికుమారిపద్మావతి,నాగభూషణం,కదురమ్మా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ పెద్దిరాజును పరామర్శించిన విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న



కూడేరు మేజర్ న్యూస్ :అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకుడు పెద్దిరాజు మంగళవారం రాత్రి ఆక్సిడెంట్ జరిగి సవేర హాస్పిటల్ చికిత్స పొందుతున్న డు విషయం తెలుసుకొని పరామర్శిస్తున్న డాక్టర్ సామ్రాట్ కేబి మధు పూజ విహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ఎంఆర్పిఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు జగ్గులస్వతంత్రకుమారి జిల్లా గౌరవ అధ్యక్షురాలు నాగమ్మ ఎంస్పి మహిళ అధ్యక్షురాలు శాంతకుమారి ఎంఎంఎస్ నగర అధ్యక్షులు పద్మావతి తదితరులు

## యువకుడి ప్రాణాలు కాపాడిన పోలీసులు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కూడేరు మండలం జల్లిపల్లి గ్రామానికి చెందిన రామాంజినేయులు జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు అతని స్నేహితుడైన రాము ఏ మారికు ఫోన్ లో వాట్సాప్ ద్వారా బుధవారం మధ్యహ్నం సమాచారం పంపాడు. రాము ఏ మారికు దిక్కుతోచని పరిస్థితుల్లో తనకు పరిచయమున్న ఆత్మకూరు ఎస్బీ హెడ్ కానిస్టేబుల్ కు సదరు సమాచారం పంపగా... అతను అనంతపురం ఎస్బీ హెడ్ కానిస్టేబుల్ శీనాకు చేరవేశాడు. ఈవిషయం అనంతపురం రూరల్ సి.ఐ శేఖర్ దృష్టికి వెళ్లింది. వెంటనే బ్లూకోల్ట్ కానిస్టేబుళ్లు దేవేంద్ర, నాగేంద్రలు బయల్దేరి సాంకెతిక పరిజ్ఞానం ద్వారా సోములదొడ్డి సమీపంలో ఉన్న రామాంజినేయుల వద్దకు చేరుకున్నారు. అప్పటికే రామాంజినేయులు తన వెంట తీసికెళ్లిన టూవీలర్ టైర్ ట్యూబ్ కు తాను ధరించిన చొక్కాని కట్టి చెట్టుకు ఉరేసుకునే ప్రయత్నిస్తున్నట్లు బ్లూకోల్ట్ కానిస్టేబుళ్లు గమనించి వేంటనే ఆపి కాపాడారు. రెండు మూడు నిముషాలు ఆలస్యమయినా రామాంజినేయులు ఉరేసుకుని ప్రాణాలు పోగొట్టుకునేవాడు. జల్లిపల్లి గ్రామంలో ఇటీవలే ఇల్లు కొనుగోలుకు చేసిన అప్పులు అధికం కావడం... వాటిని తీర్చుకోలేక ఆత్మహత్యకు పాల్పడాలని ప్రయత్నం చేయడం... పోలీసులు సకాలంలో అక్కడికి వెళ్లడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. కౌన్సెలింగ్ అనంతరం రామాంజినేయులును అతని బంధువులకు అప్పగించారు.

## మహాశివరాత్రి సందర్భంగా తమిళనాడులోని జంబుకేశ్వరంలో అన్నపూర్ణేశ్వర సేవ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి మహాశివరాత్రికి పంచభూత క్షేత్రాల నందు అన్నపూర్ణేశ్వర సేవ అన్నదాన కార్యక్రమాన్నిలి నిర్వహిస్తున్నారు .అందులో భాగంగా ఈ సంవత్సరం లితమిళనాడులోని తిరుచ్చీ జంబుకేశ్వరంలోలి అన్నపూర్ణేశ్వర సేవను నిర్వహించారు. దేవాలయం లోపల బయట రెండు ప్రదేశాల్లో అన్నపూర్ణేశ్వర సేవను చక్కె ర పొంగలి, పులిహెూర, పెరుగన్నం తదితర పదార్థాలతో భక్తులకు ప్రసాదాన్ని అందించామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సేన శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విశ్రాంతి న్యాయమూర్తి సుబ్రమణ్య కుమార్ దంపతులు మై రుక్మిణి సాయి కృష్ణ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి దివాకర్ సౌత్ ఆఫ్రికా జగన్నాథ్ కేవీఎస్ ప్రకాష్ తదితరులు ఆర్థిక సహాయం అందించారు.

## మహిళపై గాజుతో దాడి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : నగరంలోని నందమూరి నగర్ లో మహిళపై గాజు తో దాడి చేసి గాయపరిచిన సంఘటన బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి బాధితురాలు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రంగస్వామి నగర్ కు చెందిన రాజేశ్వరి అనే మహిళపై నందమూరి నగర్ లో కుల్లాయి అనే యువకుడు రాజు పెంకుతో దాడి చేసి గొంతు కోసిన సంఘటన చోటుచేసుకుంది. దీంతో ఆమెను వారి కుటుంబ సభ్యులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# రేపు ఉమర్ అలీషా జయంతి వేడుకలు

**– అనంతకు విచ్చేస్తున్న పీఠాధిపతులు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :మహా కవిగా, గొప్ప తాత్వికునిగా, అవధానిగా, పార్లమెంటు సభ్యులుగా, బహుగ్రంథకర్తగా చిరస్మరణీయ సేవలందించిన డాక్టర్ ఉమర్ ఆలీషా జయంతి రాష్ట్రస్థాయి వేడుకలు శుక్రవారం 'అనంత' వేదికగా జరుగనున్నాయి. ఈ వేడుకల వివరాలను శివరాత్రి సందర్భంగా నిర్వాహకులు బుధవారం లలితకళాపరిషత్తులో విలేకర్ల సమావేశం నిర్వహించి వివ రాలు వెల్లడించారు. వారు మాట్లాడుతూ సనాతన భారతీయ ఇతిహా సపు పుటల్లో ప్రధానంగా కనపడే పరమత సహనం, సేవా భావం, సమస్తజీవుల పట్ల అంతులేని ప్రేమానురాగాలకు ఆలవాలమైన 'శ్రీవిశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం' గురుపరంపరకు ఆలవాలమైన తూర్పు గోదావరి జిల్లా పిఠాపురంలో కొలువుదీరిందని ,దాదాపు 553 ఏళ్లకు పైగా సుదీర్ఘ చరిత్రతో ఆధ్యాత్మికతను, సూఫీ తత్వాన్ని చాటుతూ ఈ పీఠం దర్శనమిస్తుందన్నారు. 1472లో స్థాపించబడిన ఈ పీఠం చెక్కుచెదరని భక్తివిశ్వాసాలను ప్రచారం గావిస్తూ ఎంతో మందిని జీవన్ముక్తులుగా మారుస్తూ విరాజిల్లుతోందన్నారు. ఈ పీఠాధిపతులందరూ బహు భాషాకోవిదులై, కవితా విశారదులై సాహితీసేవలో తరిస్తున్నారు. ఈ కోవలో 1928 నుండి 1945 వరకు



షష్టమ పీఠాధిపతిగా వ్యవహరించిన కవిశేఖర డాక్టర్ ఉమర్ ఆలీషా రచించిన కావ్యాలు, నాటకాలతో ప్రజా చైతన్యం తెచ్చారని తెలిపారు. అంతటి మహనీయుని 140వ జయంతి వేడుకలను డాక్టర్ ఉమర్ ఆలీషా సాహితీ సమితి జిల్లా శాఖ వారు స్థానిక లలితకళా పరిషత్తులో నిర్వహిస్తున్నారు. కవిపండితుడు డాక్టర్ జగర్లపూడి శ్యామ సుందరశాస్త్రి అధ్యక్షతన జరిగే వేడుకల్లో ముఖ్యంగా అతిథిగా శ్రీవిశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం ప్రస్తుత పీఠాధిపతులు డాక్టర్ ఉమర్ ఆలీషా మహాశ యులు అనంత సదస్సుకు విచ్చేసి 'భారత దేశం- మతసామరస్యం' అనే అంశంపై ఆయన మాట్లాడుతారని నిర్వాహకులు తెలిపారు. జడ్పీ చైర్మన్ బోయగిరిజమ్మ, కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాలెం చంద్రశేఖరరెడ్డి, డాక్టర్ రమేష్ నారాయణ తదితరులు మాట్లాడతారని,మతసహనాన్ని, సాహితీ ప్రకర్షను పెంచే కార్యక్రమంలో సాహితీ ప్రియులందరూ భాగస్వాములు కావాలని కార్యక్రమ నిర్వాహకులు వెంకటేశ్వర్లు, రియాజుద్దీన్, తోట నాగరా జు, శ్రీహరిమూర్తి, సుంకర రమేష్, చెట్ల ఈరన్న విజ్ఞప్తి చేశారు.

## హర హర మహాదేవ అంటూ భక్తులతో కిటకిటలాడిన శ్రీ జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం..

**- ఉదయము నుండి భక్తుల తాకిడితో కిటికిలాడిన ఆలయ ప్రాంగణం...**

**- భక్తుల సౌకర్యార్థం పూర్తి ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు..**

**కూడేరు మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని మహాశివరాత్రి పురస్కరించుకొని ఆలయ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు మహాశివరాత్రి సందర్భంగా శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వాములకు ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక పూజలతో ఆలయ అర్చకులు పూజలు చేపట్టారు, ఉదయం నుండి భక్తుల తాకిడి ఎక్కువ కావడంతో కూడేరు సిఐ రాజు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు అసౌకర్యం లేకుండా ఆలయం ప్రాంగణమంతయు పర్యటించారు, వచ్చే భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించారు ఓం నమశ్శివాయ హర హర మహాదేవ కైలాస వాసా అఖిలాండకోటి బ్రహ్మాండ నాయక అంటూ స్వామివారిని దర్శించుకున్నారు, అలాగే శివమాలలు ధరించిన శివ భక్తులు 41 రోజు దీక్షలో పాల్గొని ఇరుముడితో స్వామికి భక్తిశ్రద్ధలతో అందజేశారు, వచ్చిన భక్తులకు ఓరుగంటి వారి సత్రమునందు మధ్యాహ్నం నుండి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు, అలాగే శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామికి ముక్కుబడిగా ఉన్నవారు వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు భారీగా ఏర్పాటు చేశారు, మహాశివరాత్రి పురస్కరించుకొని జిల్లా నలుమూలల నుండి కాక పక్క రాష్ట్రాలైన కర్ణాటక తెలంగాణ నుండి భక్తులు భారీగా తరలివచ్చారు ఆలయ అధికారులు భక్తులకు నీటి సౌకర్యం విశ్రాంతి తీసుకోవడానికి ఆలయ



ప్రాంగణంలో గుడారములు ఏర్పాటు చేశారు, స్వామివారిని కొలిచే భక్తులకు కొంగుబంగారంగా కోర్కెలు తీరుస్తాడని భక్తుల విశ్వాసం ఉదయం నుండి ఉపవాసాలతో స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించి గురువారం సాయంత్రం దాకా ఉపవాసాలు ఉండి సాయంత్రం ఆకాశంలో చుక్కల చూసిన ఉపవాసాలు ఉండిన భక్తులు ఒక్కు పొద్దు విడిచి స్వామి వారిని పూజించి భోజనం చేసెదరు రాత్రి 12 గంటల 30 నిమిషములకు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం తిలకించడానికి భక్తులు తండోపతండాలుగా స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు.

## ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం బడ్జెట్ కేటాయింపులు జరపాలి

**- ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం డిమాండ్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టప్రకారమే బడ్జెట్ కేటాయింపులు జరపాలని ఆల్ ఇండియా ఎస్సీ ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వీఎం రవిశంకర్ డిమాండ్ చేశారు. బుధవారం ఎన్జీవో హెూం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఏపీ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టబోయే రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీ ,ఎస్టీల సంక్షేమానికి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం 2013 లోని చాప్టర్ 2 మూడవ క్లాజు ప్రకారం ప్రస్తుత జనాభా ప్రాతిపదికన రూ.46 వేల కోట్ల రూపా యలు బడ్జెట్ కేటాయింపులు జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సర లలో బడ్జెట్ కేటాయింపులు చాలా తక్కువ జరిపిన కారణంగా ఎస్సీ,



ఎస్టీల సంక్షేమం అసంపూర్ణ దిశగా సాగిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నైనా సబ్ ప్లాన్ చట్టం' 2013 ప్రకారం జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు జరిపి రాజ్యాంగం నిర్దేశించిన సంపూర్ణ సామాజిక, ఆర్థిక న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ కార్యవర్గం సభ్యులు సోమశేఖర్ , సంఘం సలహాదా రులు సుబ్బన్న పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహన దొంగల అరెస్టు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, అనంతపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గత పదిరోజుల కాలంలో బళ్లారి బైపాస్ లో ఒక హెూండా షైన్ మోటార్ సైకిల్ దొంగతనం కేసు మరియు మారుతి నగర్ ఫస్ట్ క్లాస్ లో మరొక హీరో స్ప్లెండర్ మోటార్ సైకిల్ దొంగిలించిన రెండు మోటార్ సైకిల్ దొంగతనానికి పాల్పడిన పాత నేరస్తుడైన అనంతపురం టౌన్ ఏ ఎస్ ఆర్ నగర్ కు చెందిన చాకలి మధు మరియు పెనుగొండకు చెందిన మంగలి నరసింహులు అను ఇద్దరు నిందితులను ఇన్స్పెక్టర్ %ఖ%.సాయినాథ్ అరెస్టు చేసి, వారి నుండి చోరీ కాపడిన హెూండా షైన్ మోటార్ సైకిల్ మరియు హీరో స్పెండర్ మోటార్ సైకిలను స్వాధీనం చేసుకొని, ఇద్దరినీ కోర్టు హాజరపరిచి జిల్లా జైలుకు రిమాండ్ నిమిత్తం పంపడమైనది.



ఈ పాత నేరస్తుడైన చాకలి మధుని మరియు అతని అనుచరుడైన మంగలి నరసింహులను పట్టుకొని రెండు మోటారు సైకిల్ దొంగతనాలను డిటెక్ట్ చేయడంలో మంచి ప్రతిభ చూపిన అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రమేష్ మరియు పోలీస్ కానిస్టేబులు ప్రణేష్, మహేష్ లను అభినందిస్తూ ప్రోత్సాహక రివార్డులు ఇవ్వడానికి ఎస్పీ కి ప్రతిపాదనలను పంపడమైనది.

# స్టాలిన్ స్వార్థ రాజకీయాలకు హిందీ భాషను వాడుకోవద్దు..

**హిందీ భాషేతర పార్లమెంట్ సభ్యులందరికీ హిందీ భాషా శిక్షణ ఇవ్వండి..**

**హిందీ సేవాసదన్ వ్యవస్థాపక, ప్రధాన కార్యదర్శి, హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** భారత జాతిని ఏకం చేసి జాతీయ సమైక్యతను పెంపొందించి భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి స్వాతంత్ర్యం సాధించడంలో కీలకపాత్ర పోషించి స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగం ద్వార దేశ అధికార భాషగా గుర్తింపు పొందిన హిందీని తమ స్వార్ధ రాజకీయాల ప్రయోజనాల కొరకు వాడుకోవద్దని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కు హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి పత్రికాముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్.గైలువల్లి మాట్లాడుతూ.. గత కొద్ది రోజుల నుండి హిందీ భాషకు వ్యతిరేకంగా స్టాలిన్ మాట్లాడడం ఇది ఒకరకంగా దేశ అధికార భాష హిందీని అవమానించడమేనని తెలిపారు. హిందీ భాష అమలు మీద తమ వ్యక్తిగత అభిప్రాయంగా కాకుండ తమ రాష్ట్రమైన తమిళనాడులోని ప్రజల, విద్యార్థుల అభిప్రాయాన్ని సేకరించి తద్వార నిర్ణయం తీసుకోవాలని హితవు పలికారు. తమ వ్యక్తిగత అభిప్రాయాన్ని తమ రాష్ట్ర ప్రజలకే కాకుండా ఇతర హిందీ భాషేతర రాష్ట్రాలకు అంటించాలని చూడడం మంచిదికాదన్నారు. స్టాలిన్ కు నూతన విద్యా విధానం మీద అభ్యంతరాలు, సమస్యలు వుంటే కేంద్ర ప్రభుత్వం, పార్లమెంటు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రపంచ దేశాలు హిందీ భాష మీద ఆసక్తి చూపి వారి దేశాలలోని యూనివర్శిటీలలో హిందీ భాషా విభాగాలను ప్రారంభించాయని, చాలా దేశాలలో పాఠశాలస్థాయిలో హిందీ భాషను ఆప్షనల్ సబ్జెక్టుగా ఎంపిక చేసుకునే అవకాశమును అక్కడి ప్రభుత్వాలు అవకాశం కల్పిస్తున్నాయని ప్రపంచీకరణలో భాగంగా ప్రపంచమంతా ఒక్క చోటికి చేరుతుంటే ఇంకా ఈ రాజకీయాలేంటని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో వివిధ భాషలలో ప్రావీణ్యం వుంటే విద్యార్థులకు మంచి భవిష్యత్తు వుంటుందని హిందీ భాష వల్ల ఉద్యోగ ఉపాధి అవకాశములు కూడ బాగున్నాయన్నారు. అదేవిధంగా తెలుగు రాష్ట్రలలో ప్రాథమిక స్థాయి నుండి దేశ అధికార భాష హిందీని ప్రవేశపెట్టాలని ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యక్షంగా కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వారి కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. దీనివలన రెండు రాష్ట్రాలలోని విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు వుంటుందని తెలిపారు. అదేవిధంగా హిందీ భాషేతర రాష్ట్రాల నుండి ఎంపికైన లోక్ సభ, రాజ్యసభలోని పార్లమెంటు సభ్యులందరికి హిందీ భాష శిక్షణ తరగతులను నిర్వహించి హిందీ భాష నేర్చుకునే అవకాశం కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హెూంశాఖామంత్రి అమిత్ షా, లోక్సభ స్పీకర్ ఓమ్బిర్లా, రాజ్యసభ స్పీకర్ ఉపరాష్ట్రపతి జగదీప్ ధనడ్ కి విన్నవించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం అవకాశమిస్తే తమ సంస్థ హిందీ ప్రచారసభ హైదరాబాద్ ఆధ్వర్యంలో హిందీ భాషా శిక్షణా తరగతులు నిర్వహించడానికి సిద్ధమని తెలిపారు. హిందీ భాషేతర పార్లమెంటు సభ్యులందరూ తమ రాష్ట్రాల, తమ ప్రాంతాల, ఇతర ఏ సమస్యలనైన పార్లమెంట్లో హిందీ భాషలో ప్రశ్నించడం, తెలియజేయడం వలన దేశ ప్రజలందరికీ అర్థమవుతుందని దీనివలన తమ తమ రాష్ట్రాల ప్రాంతాల ప్రజలకు మేలు చేకూరుతుందని తెలిపారు.

హిందీ భాషా జోడ్నే వాలి భాషా హై తోడ్నే వాలి భాషా నహీ హై అని హిందీ భాషను వ్యతిరేకించే రాజకీయ నాయకులందరు ఇకనుండైన హిందీ భాష వ్యతిరేక మాటలకు స్వస్తి పలకాలని లేదంటే జాతీయ సమైఖ్యతకు నష్టం వాటిల్లే ప్రమాదం వుందని గుర్తించాలని గైబువలి తెలిపారు.

## ఐఎఫ్టియు విలీన సభను విజయవంతం చేయండి




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో బుధవారం ఐ ఎఫ్ టి యు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో రాజమండ్రి నగరంలో మార్చ్ రెండో తారీఖున గతములో ఐఎఫ్టియు నుండి విడిపోయి ఐ ఎఫ్ టి యు కమిటీని ఏర్పాటు చేసుకున్న వారు మరల తిరిగి ఇప్పుడు ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీలోనికి విలీనం కావడం జరుగుతున్నది. విలీన సభను విజయవంతం చేయడానికి వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి, సురేష్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాల కాలంలో ప్రజలకు రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కులను భావ ప్రకటన స్వేచ్ఛను తీవ్రంగా అణిచివేస్తూ, రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీరం చేస్తూ తన ఫాసిస్ట్ పరిపాలనను కొనసాగించడం జరుగుతున్నది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయి, కేంద్ర ప్రభుత్వం 176 లక్షల కోట్లు అప్పు ఉన్నది దీనితో దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నది. దీని నుండి బయటపడడానికి మోడీ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలతో ఉత్తరప్రదేశ్ లో మహా కుంభమేళ కార్యక్రమాన్ని నిర్వహించి కోట్లాదిమంది ప్రజల హృదయాలలో హిందూ మతోన్మాదాన్ని నింపుతూ దేశంలో లౌకికవాద స్ఫూర్తిని దెబ్బతీయడం జరుగుతున్నది. రాష్ట్రంలో కార్మిక ఉద్యమాలను మరింత విస్తృతపరచడానికి బలపడడానికి ఉపయోగపడుతుందని తెలుపుతూ రాజమండ్రిలో జరిగే విలీన సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపు నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు పట్టణ అధ్యక్షులు హనుమంతు, కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు సత్తార్, రఘునాథ రెడ్డి, కమిటీ సభ్యులు నారాయణ, భాష, రాందాస్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

### శింగనమలలో

## ఘనంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

**ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కుటుంబ సభ్యులు**



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని వెలసిన అతి పురాతనమైన శ్రీ భవాని శంకర దేవాలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహెూత్సవంనకు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మరియు టిడిపి సీనియర్ నాయకులు బండారు లీలావతి,బండారు రవికుమార్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు భవాని శంకర దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పురోహితులు సుబ్బరంగయ్య స్వామి,అనీల్ ,హరి స్వాముల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణ చేస్తూ శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం భవాని,శంకరుల కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బండారు కుటుంబ సభ్యులు,టిడిపి సీనియర్ నాయకులు మారుతీ నాయుడు,పలువురు గ్రామస్థులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.